కన్నుల పండువగా
కల్యాణోత్సవం



ప్రత్యేక అలంకరణలో మాణిక్య రంగనాథస్వామి,



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గుత్తి రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ, మాణిక్య రంగనాథస్వామి కల్యాణోత్సవాన్ని గురువారం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా వేకువజామున స్వామి వారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన చేశారు. వివిధ పుష్పాలతో అలంకరించి ఆకుపూజలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 10 గంటలకు శాంతి హోమం చేపట్టారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత బొలికొండ రంగనాథస్వామి ఉత్సవ మూర్తులకు అర్చకులు కల్యాణం నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో మాణిక్య రంగనాథ స్వామి ధర్మకర్త మాకం శ్రీకాంత్, అధ్యక్షుడు జీవీ రామన్, అర్చకులు, నరసింహ రవి స్వామి, నవీన్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.

ఊసేలేని ఉజ్వల

- గ్యాస్ పథకంపై నీలి నీడలు
- నాలుగేళ్లుగా అతీగతీలేని పరిస్థితి
- జిల్లాలో 37,998 మందికే లబ్ధి

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కట్టెల పొయ్యి నుంచి వచ్చే పొగతో ఇబ్బంది పడకుండా గ్యాస్ వంట అలవాటైంది. అది పేదలకు ఇంకా భారంగానే మారుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తోంది. కేంద్ర ప్రభుత్వం సుమారు తొమ్మిదేళ్ల క్రితం పేదల కోసం ఉజ్వల యోజన గ్యాస్ పథకం ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఆ పథకం పేదల దరి చేరడం లేదు. ఆ పథకం ఊసే కనిపించడం లేదు. కనీసం ఆ పథకం ఉందా..?అనే సందేహాలు వ్యక్తమయ్యే పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత గ్యాస్ సబ్సిడీ ఇస్తున్న నేపథ్యంలో ఉజ్వల గ్యాస్ పథకం మరోసారి చర్చనీయాంశమైంది.

వారే అర్హులు...

ఉజ్వల యోజన అనేది ఆర్థికంగా వెనుకబడిన వర్గాల మహిళలకు సబ్సిడీతో గ్యాస్ కనెక్షన్లను అందించేందుకు 2016లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. సాంప్రదాయ బయోగ్యాస్ ఆధారిత వంట పద్ధతులతో కలిగే ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడం, శుభ్రమైన వంట ఇంధనాన్ని ప్రోత్సహించడం కోసం ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయసున్న మహిళలు అర్హులు. ఎల్‌పీజీ కనెక్షన్ లేని బీపీఎల్ కుటుంబానికి చెందిన మహిళ అయి ఉండాలి. లబ్ధిదారులను 2011 జనాభా ప్రాతిపదికన గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీలు, అత్యంత వెనుకబడిన తరగతులు(ఎంబీసీ), అటవీ నివాసులు, నదీ దీవుల్లో నివసించే ప్రజలను ఈ వర్గాల అర్హులుగా తేల్చారు.

చౌక ధరకే గ్యాస్, సిలిండర్ ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు అందుతుంది.

ఉపయోగమేంటి...?

ప్రస్తుతం కొత్తగా గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలంటే తడిసి మోపెడవుతోంది. స్టవ్ లేకుండా సింగిల్ సిలిండర్ కనెక్షన్ తీసుకుంటే రూ.4,200 అవుతుంది. అదే స్టౌతో కలిపి (ధరను బట్టిరూ.1900 నుంచి 3500) రూ.6,100 నుంచి రూ.7,700 వరకు ఖర్చవుతుంది. స్టవ్ లేకుండా డబుల్ సిలిండర్ రూ.7,320 వెచ్చించాలి. ఇందుకు స్టవ్ ఖర్చు అదనం. ఉజ్వల పథకం కింద స్టవ్, సింగిల్ సిలిండర్ సెట్ ఉచితంగా ఇస్తారు. అనంతరం విడతల వారిగా రూ.3వేలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఈ పథకం కోసం కొత్త దంపతులు, పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి. పథకం ఇప్పటికైతే అందనంత దూరంలో ఉంది.



కొందరికే లబ్ధి

ఈ పథకంపై తొలుత లబ్ధిదారుల్లో ఆసక్తి కనించినా.. క్రమంగా తగ్గిపోయినట్లు కనిపిస్తోంది. గ్యాస్ ఏజెన్సీల పరిధిలో నమోదైన లెక్కలే ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2016లో ప్రారంభించిన ఉజ్వల యోజన పథకం 2021 వరకు సజావుగా సాగిందని ఏజెన్సీ వర్గాలు చెబుతున్నాయి. అనంతరం కొంత సమయం ఇచ్చి మూడు నెలలకోసారి అవకాశం కల్పిస్తూ వచ్చారు. ఆ తర్వాత ఆ పథకం ఊసే లేకుండా పోయింది. జిల్లాలో ఇప్పటి వరకు 37,998 కుటుంబాలకే లబ్ధి చేకూరింది. మొత్తం 48 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో ఇవి నమోదయ్యాయి.

తాడిపత్రికి పెద్దారెడ్డి.. కష్టమే..!

- రానివ్వబోమంటున్న జేసీపీఆర్, శ్రేణులు
- శాంతిభద్రతల సమస్యతో పోలీసుల అడ్డగింత
- కోర్టు ఉత్తర్వులతో నీరుగారిన కేతిరెడ్డి ఆశలు
- ఇరువర్గాల్లో ఫ్యాక్షన్, కేసుల భయం



డీఎస్పీతో వాదిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి

తాడిపత్రి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రికి రావడం అంత సులభం కాదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వైసీపీ అధికారంలో ఉండగా పెద్దారెడ్డి అనుసరించిన వైఖరి వల్లే ప్రస్తుత పరిస్థితి ఏర్పడినట్లు పట్టణ ప్రజ లు చెబుతున్నారు. మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి నివాసంలోకి వెళ్లడం, అతడి అనుచరులపై అనేక కేసులు పెట్టించడం, జేసీ ముఖ్య అనుచరుడు ఎస్వీ రవీంద్రారెడ్డి అలియాస్ పొట్టిరవిని ఐదేళ్లపాటు తాడిపత్రిలోకి రానీయకపోవడం తదితర కారణాలు పెద్దారెడ్డి రాకకు ప్రతిబంధకంగా మారాయి. అలాగే నాలుగు దశాబ్దాల జేసీ కుటుంబ రాజకీయ ఆధిపత్యానికి పెద్దారెడ్డి రాకతో 2019లో గండిపడింది. ఈ నేపథ్యంలో పెద్దారెడ్డిని ఎట్టి పరిస్థితుల్లోనూ తాడిపత్రికి రానీయకూడదన్న ఆలోచన జేసీ ప్రభాకర్‌రెడ్డితోపాటు టీడీపీ శ్రేణుల్లో బలంగా ఉందనే మాటలు వినిపిస్తున్నాయి.

అప్పట్లో అలా.. ఇప్పుడిలా..

ప్రబోధానంద వివాదం(2017)లో నమోదైన కేసులను టీడీపీ పాలనలో కొట్టేయించుకోకపోవడం అప్పట్లో పెద్దారెడ్డికి బాగా కలిసి వచ్చింది. ఆ కేసులను ఆసరా చేసుకొని జేసీ ముఖ్యఅనుచరులు, టీడీపీ శ్రేణులపై కేసులు పెట్టి జైలుకు పంపారు. ఈ సంఘటనలే ఇప్పుడు పెద్దారెడ్డికి ఇబ్బంది కలిగిస్తున్నాయి. గతంలో ప్రబోధానంద కేసు పెద్దారెడ్డికి ఎలా కలిసివచ్చిందో.. ఎన్నికల ఘర్షణలు కేసులు ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్‌కు కలిసి వచ్చినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. జేసీ, పెద్దిరెడ్డి మధ్య ఘర్షణ వైఖరితో పోలీసులు నిద్రలేని రాత్రులు గడపాల్సిన పరిస్థితి నెలకొంది.

ఏదో ఒక ప్రోగ్రాంతో అడ్డగింత

పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లాలనుకున్న ప్రతిసారీ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పట్టణంలో ఏదో ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నాడు. దీంతో పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుందని పోలీసులు ఆయన్ను అడ్డుకుంటున్నారు. దీంతో తాడిపత్రికి వెళ్లడానికి పెద్దారెడ్డి హైకోర్టు నుంచి పర్మిషన్ తెచ్చుకున్నారు. అదే రోజే జేసీ ప్రభాకర్‌రెడ్డి తాడిపత్రిలోని ఫ్లైఓవర్ వద్ద అనంతపురం రహదారిలో ధ్యానశివుడి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేశాడు. కార్యక్రమానికి టీడీపీ నాయకులు, శ్రేణులు, జేసీ అభిమానులు భారీగా తరలివచ్చారు. దీంతో తాడిపత్రికి పెద్దారెడ్డి వెళితే రక్షణ కల్పించడం కష్టమతుందన్న భావనతో కోర్టు ఆర్డర్ ఉన్నా పుట్లూరు మండలం నారాయణరెడ్డిపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అయితే తాను వెళ్లి తీరాల్సిందేనని పెద్దారెడ్డి దాదాపు 7 గంటల పాటు రోడ్డుపైన బైఠాయించారు. అయినా పోలీసులు అనుమతించకపోవడంతో విధిలేని పరిస్థితిలో వెనక్కు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో పోలీసులు పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే రక్షణ కల్పించలేమని హైకోర్టులో పిటీషన్ వేశారు. దీంతో అంతకుముసుపు పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్లేందుకు భద్రత కల్పించాలని హైకోర్టు సింగిల్‌బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేస్తూ డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చింది. ఈ పరిణామాలన్నీ గమనిస్తే రాబోయే మున్సిపల్, స్థానిక ఎన్నికలకు కూడా పెద్దారెడ్డి తాడిపత్రికి రావడం కష్టమన్న భావన కలుగుతోంది. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తే జేసీ, కేతిరెడ్డి వర్గాల మధ్య ఘర్షణలు జరిగి మళ్లీ ఎక్కడ ఫ్యాక్షన్ ప్రారంభమవుతుందోననే ఆందోళన సర్వత్రా నెలకొంది. ప్రస్తుత రాజకీయాలు కక్షపూరితంగా మారాయని సామాన్యులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేసుల భయంతో చోటా మోటా నాయకులు సతమతమవుతున్నారు.

అర్హులకు పింఛన్లు పునరుద్ధరిస్తాం

- డీఆర్‌డీఏ పీడీ శైలజ

7 లో

వడ్డీ వ్యాపారి అరెస్టు

జిల్లా నుంచి బహిష్కరిస్తాం: డీఎస్పీ హేమంత్‌కుమార్

7 లో

బి.పెడ్ ఫలితాలు విడుదల

(వివరాలు 7లో...)





హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణాజలాలు

కరువుతీరా.. కృష్ణమ్మ..

- ప్రభుత్వం ముందుచూపుతో జలకళ
- హంద్రీనీవా కాలువ ఆధునికీకరణతో సాఫీగా నీటి ప్రవాహం
- 45 రోజుల్లో చెరువులు నింపే ప్రణాళిక

పుట్టపర్తి, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వరప్రదాయినిగా భావిస్తున్న హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లకు జలకళ తీసుకొస్తోంది. పుంగనూరు ఉపకాలువలో కుప్పం వైపు పరుగులిడుతోంది. జిల్లాను ఈసారి జలాలు ముందస్తుగానే పలకరించాయి. రిజర్వాయర్లు, చెరువులు నిండుకుంటున్నాయి. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గతనెల 17న నద్యాల జిల్లా మల్యాల పంప్‌హౌస్ వద్ద సీఎం చంద్రబాబు హంద్రీనీవా కాలువకు నీటిని లాంఛనంగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండో దశ కాలువకు నీటి విడుదలతో ఎన్నడూలేనివిధంగా ఈసారి జిల్లాలో

(మిగతా 6లో...)

వైసీపీ ప్రభుత్వం నాటి అక్రమ కేసు కొట్టివేత

ప్రభుత్వ విప్ కాలవ సహా 20 మంది టీడీపీ నేతలకు ఊరట

(వివరాలు మెయిన్‌లో...)

పంటల బీమాపై
అనాసక్తి

(వివరాలు 6వ పేజీలో....)

గణేష్ ఉత్సవాలకు
ఆన్‌లైన్‌లో అనుమతి

- ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి పండుగ నేపథ్యంలో గణేష్ ఉత్సవ విగ్రహాలు, మండపాల ఏర్పాటు అనుమతి కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ganeshutsav.net. వెబ్‌సైట్ ప్రారంభించినట్లు ఎస్పీ జగదీష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఈ వెబ్‌సైట్ ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు పొందాలన్నారు. ఉత్సవ కమిటీలు తప్పనిసరిగా ఈ వెబ్‌సైట్ సేవలను వినియోగించుకోవాల న్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత సంబంధిత పోలీస్ అధికారి మండపస్థలాన్ని తనిఖీ చేసి, నిబంధనల మేరకు ఉంటే క్యూఆర్ కోడ్‌తో కూడిన నిరభ్యంతర పత్రాన్ని జారీ చేస్తారన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఈ అనుమతులు తప్పనిసరి అంటూ పేర్కొన్నారు.

మారిస్తేనే మంచిది!

డెమూ రైలు వేళలపై ప్రయాణికులు

బెంగళూరు డెమూకు పెరుగుతున్న డిమాండ్

టైమింగ్ మార్పునకు ప్రజాప్రతినిధుల ప్రయత్నం



సీటు దొరుకుతుందో.. లేదో.. అని రైలు ఎక్కుతున్న ప్రయాణికులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం నుంచి బెంగళూరుకు రాకపోకలు సాగిస్తున్న డెమూ రైలుకు రోజు రోజుకు డిమాండ్ పెరుగుతోంది. తొలుత బెంగళూరు నుంచి పుట్టపర్తి వరకు మాత్రమే ఈ రైలు రాకపోకలు సాగించేది. అయితే స్థానిక ప్రజాప్రతినిధుల పోరాటంతో అనంతపురం వరకు వచ్చింది. రైలు (66559 - 66560) బెంగళూరులో ఉదయం 8.35 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 1.55 గంటలకు అనంతపురం చేరుతోంది. ఇక్కడి నుంచి 2.10 గంటలకు బయల్దేరి రాత్రి 7.50 గంటలకు బెంగళూరు చేరుతోంది. ఈ రైలు విద్యార్థులు, ఉద్యోగులకు అనుకూలంగా నడపలేకపోతున్నామనే బాధ స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి వ్యక్తం అవుతోంది. రైలు వేళల్లో మార్పుల కోసం ఉద్యోగ సంఘాల నాయకులు, ఇతర ప్రజలు పెద్ద ఎత్తున స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత రైల్వే అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు. ఈక్రమంలోనే ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అవకాశం దొరికినప్పుడల్లా కేంద్ర మంత్రులతో పాటు జీఎం, డీఆర్ఎం స్థాయి అధికారులకు సమస్య వివరిస్తున్నారు.

నీళ్లే సమస్య

అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభం కావాలంటే డెమూకు సరిపడేలా నీటిని నింపడానికి కావాల్సిన సౌకర్యాలు లేకపోవడం ప్రధాన సమస్యగా చెబుతున్నారు. అయితే తాత్కాలికంగా అందుబాటులో ఉన్న స్టేషన్లలో నీటిని నింపి అందరికి ఆమోదయోగ్యంగా డెమూను ఉదయం పూట అనంతపురం నుంచి ప్రారంభించడానికి అవకాశం ఉంది. బెంగళూరు నుంచి వచ్చే సమయంలో ధర్మవరంలో నీటిని నింపడానికి అవకాశం ఉంది. ఒక వేళ అక్కడ ఇబ్బందులు ఉన్నాయనుకుంటే మరో 20 కిలోమీటర్లు రైలును కల్లూరు వరకు పొడగిస్తే అక్కడ నీటిని నింపుకొనే వెసులుబాటు ఉంది. ఉదయం 8.35కి అనంతపురం స్టేషన్ నుంచి రైలు బయల్దేరితే జిల్లా కేంద్రం నుంచి హిందూపురం వరకు రాకపోకలు సాగించే ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుంది. రైల్వే అధికారులు స్పందించి డెమూను ఉదయం సమయంలో కూడా అనంతపురం నుంచి ప్రారంభించేలా చూడాలని కోరుతున్నారు.

డెమూ చాలా ప్రయోజనకరం



అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లడానికి డెమూ రైలు చాలా ప్రయోజకరంగా ఉంది. ఉరవకొండ నుంచి బెంగళూరు వెళ్లాలని వచ్చాం. ఉరవకొండ నుంచి అనంతపురం వచ్చిన బస్సు చార్జీని పోలిస్తే.. అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లడానికే తక్కువగా ఉంది. కేవలం రూ.50తో అనంతపురం నుంచి బెంగళూరు చేరతాం.

- జయరాం, ప్రయాణికుడు

వేళలు మారిస్తే బాగుంటుంది..



ప్రస్తుతానికి అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లడానికి తక్కువ ఖర్చుతో డెమూ రైలు అందుబాటులో ఉండటం చాలా ప్రయోజనకరం. మధ్యాహ్నం సమయంలో కాకుండా సమయాన్ని మార్చి ఉదయం నుంచి ప్రారంభిస్తే చాలా బాగుంటుంది.

- దొరబాబు, ప్రయాణికుడు

పంటల బీమాపై అనాసక్తి

- వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తున్నా పట్టించుకోని రైతులు
- బ్యాంకులో రుణం తీసుకున్న వారికి నెలాఖరు వరకు అవకాశం





బొమ్మనహాళ్ మండలంలో సాగుచేసిన వరి పంట

బొమ్మనహాళ్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే బీమా రైతులకు ఆసరాగా ఉంటోంది. సాధారణంగా బ్యాంకులు, సొసైటీలు ప్రీమియం వసూలు చేసి బీమా సంస్థలకు చెల్లిస్తాయి. మిగిలిన రైతులు మాత్రం సచివాలయాలు, పోస్టాఫీసులు ద్వారా, లేదా నేరుగా ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశం ఉంది. పంటల బీమాపై వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తున్నా మండలంలో బ్యాంకు రుణాలు తీసుకోని రైతులు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా పంట నష్టం జరిగితే రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. బీమా చేయించుకున్నా, పంట నష్టం జరిగితే పరిహారం వస్తుందో రాదోనన్న అనుమానంతో పలువురు రైతులు నిరాసక్తిగా ఉంటున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ విధానంలా కాకుండా కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. అమలు బాధ్యతను జిల్లాల వారీగా బీమా కంపెనీలకు అప్పగించారు. జిల్లా పరిధిలో పంటల బీమా పథకాన్ని ఏఐసీ కంపెనీ అమలు చేయనుంది.

ఎంపిక చేసిన పంటలకు బీమా

జిల్లావారీగా ఎంపిక చేసిన పంటలకే బీమా వర్తింపచేస్తున్నారు. వరి పంటకు గ్రామం యూనిట్‌గా బీమాను అమలు చేస్తారు. పంట కోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల ఆధారంగా లెక్కించిన సగటు దిగుబడిని పోల్చి ఏ మేరకు దిగుబడి తగ్గిందో ఆమేర పరిహారం చెల్లిస్తారు. రైతు వాటా ప్రీమియంను చెల్లించి పంటల బీమా పొందవచ్చు. ఇందుకు రైతులతో పాటు కౌలు రైతులూ అర్హులే. బ్యాంకులు, సొసైటీలు ద్వారా రుణం పొందినప్పుడు వారే బీమా ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి చెల్లిస్తారు. ఒకవేళ బీమా మంజూరైతే సంబంధిత రైతు రుణ ఖాతా ద్వారా చెల్లిస్తారు.

రుణం తీసుకోనివారికి ముగిసిన గడువు

బ్యాంకు, సొసైటీల్లో పంట రుణం తీసుకోని రైతులకు గ్రామ సచివాలయాలు, పోస్టాఫీసుల ద్వారా ప్రీమియం చెల్లించి, బీమా చేసుకునేందుకు అవకాశం ఉండేది. ఈ నెల 15తో వారికి ఆ గడువు ముగిసింది. పంట రునాలు తీసుకున్న వారికి మాత్రమే ఈ నెలాఖరి వరకు అవకాశం ఉంది. అలాగే వరి పంట సాగు చేస్తున్నవారికి కూడా అవకాశం ఈనెల చివరి వరకు ఉంది. అయితే రైతుల నుంచి స్పందన మాత్రం అంతంత మాత్రంగానే ఉంది.


ఏడువేల ఎకరాల్లో వరిసాగు



వరి పంట సాగు చేస్తున్న వారు బ్యాంకు, సొసైటీలల్లో రుణాలు తీసుకున్న వారికి ఈ నెల ఆఖరి వరకు బీమా చేయించుకునే అవకాశం ఉంది. మండలంలో ఇప్పటి వరకు వరి పంట ఏడు వేల ఎకరాల్లో సాగైంది. క్రాప్ బుకింగ్ 300 ఎకరాలకు చేశాం ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటం, యూరియా పంపిణీలో సిబ్బంది బిజీగా ఉండటం వల్ల పంట నమోదుకు ఆటంకం కలిగింది. త్వరలోనే పంట నమోదు కార్యక్రమం మొదలు పెడతాం.

-సాయికుమార్, ఏఓ, బొమ్మనహాళ్

టమోటా కిలో రూ.40



అనంతపురం రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో గురువారం కిలో టామోటాలు గరిష్ఠంగా రూ.40తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా కనిష్ఠ ధర రూ.24, సరాసరిధర రూ.32తో విక్రయా లు జరిగాయన్నారు. మార్కెట్‌కు 3,750 టన్నుల టమోటాలు వచ్చినట్లు పేర్కొన్నారు.

చీనీ టన్ను రూ.19వేలు

అనంతపురం రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ. 19వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.10వేలు, సరాసరిగా ధర రూ.14వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 841 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.



డిగ్రీ పాఠ్యాంశంగా బొగ్గుల పొయ్యి



డాక్టర్ ప్రగతి

హిందూపురం/అనంతపురం టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): హిందూపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి రచించిన కవిత 'బొగ్గుల పొయ్యి'ని ప్రభుత్వం డిగ్రీ పాఠ్యాంశంగా చేర్చింది. తూమచెర్ల రాజారాం సంపాదకీయంలో ప్రగతి రచించిన 'నీలకురింజి సముద్రం' కవిత్వ సంపుటిలోనిది ఈ కవిత. 2025-26 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యే బీఏ, బీకాం, బీఎస్సీ, మొదటి సెమిస్టర్ జనరల్ తెలుగు సిలబస్‌లో 'బొగ్గుల పొయ్యి'ని చేర్చడం పట్ల డాక్టర్ ప్రగతి హర్షం వ్యక్తం చేశారు. ఆమె స్వగ్రామం తాడిపత్రి మండలం పులి ప్రొద్దుటూరు. రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ చేసి, అధ్యాపకురాలిగా పనిచేశారు. ప్రస్తుతం హిందూపురం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే విజ్ఞానదాయక, సామాజిక, సాహితీ అంశాల గురించి వివిధ పత్రికల్లో వ్యాసాలు రాస్తున్నారు. ఆకాశవాణి, రేడియో ద్వారా ఎన్నో ప్రసంగాలు చేశారు. 2013 నుంచి కథ, రచన మొదలగు వాటిలో మరణ వాంగ్మూలం పేరుతో ఆత్మహత్యల సాహిత్య ప్రస్తానం మొదటి కథగా ప్రచురితమైంది. ఇప్పటి వరకు 40 కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 'ప్రతి ఫెయిల్యూర్‌లో ఓ గెలిచేదారి' అనే పుస్తకాన్ని గతేడాది ప్రచురించారు. కోయిలచెట్టు, కొన్నిచీకట్లు ఓ వెలుతురు, నీలపురింజి సముద్రం తదితర కథలు ప్రచురితమయ్యాయి. ఈమె కవిత పాఠ్యాంశంలో చేర్చడానికి ఎంపిక కావడంతో అధ్యాపక బృందం.. ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

కూటమితోనే ఆరె కటికలకు గుర్తింపు



ముఖ్యమంత్రి చంద్రబాబుతో హరికృష్ణరావు

అనంతపురం క్లాక్‌టవర్/పెద్దవడుగూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోనే ఆరె కటికలకు గుర్తింపు లభించిందని ఆరె కటిక సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ హరికృష్ణరావు తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలోని బీసీ సంక్షేమ భవన్‌లో ఆరె కటిక సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితుడైన పెద్దవడుగూరుకు చెందిన హనుమంతకారి హరికృష్ణరావు బాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరె కటికల అభివృద్ధి, సంక్షేమకోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆరె కటిక సంఘం నాయకులు కుళ్లాయిబాబు, అశోక్ పాల్గొన్నారు.

● భక్తిపారవశ్యం



పాటలు పాడుతున్న విద్యార్థులు

పుట్టపర్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు భక్తిగీతాల ఆలాపనతో అలరింపజేశారు. ఎంబీఏ కోర్సు ప్రవేశపెట్టి 40 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా గురువారం సాయంత్రం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు. గంటపాటు సత్యసాయి ప్రేమతత్వం, ఆధ్యాత్మిక బోధనలపై కచేరి నిర్వహించారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

ధర్మవరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు



పట్టుచీరలను పరిశీలిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు పట్టుచీరల దుకాణాల్లో హ్యాండ్‌లూమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. పట్టు చీరలను పరిశీలించారు. చేనేత రకాలపై హ్యాండ్‌లూమ్ మార్క్ వేసుకోవాలన్నారు. ప్యూర్ హ్యాండ్‌లూమ్ పట్టుచీరలు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి మంజునాథ్, జోనల్ టెక్స్‌టైల్స్ అధికారి భీమయ్య, తిరుపతికి చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఐజయ్య, ఏడీఓలు సుబ్బానాయుడు, శీనానాయక్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు ● ఎస్పీ రత్న

అనుమతులు తప్పనిసరి



శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు సంబంధిత పోలీసుస్టేషన్లలో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్పీ రత్న గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. http//ganeshutsafw.net వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తద్వారా నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) పొందవచ్చన్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారి వినాయక మండపాల ప్రాంతాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్‌తో కూడిన ఎన్‌ఓసీ జారీ చేస్తారని ఎస్పీ తెలియజేశారు.

నిబంధనలు ఇవీ..

- వినాయక మండపాల ఏర్పాటుకు 5, అంతకంటే ఎక్కువమంది కమిటీగా ఏర్పడి, వారి వివరాలు సంబంధిత పోలీసుస్టేషన్లలో గుర్తింపుకార్డు నకలు అందజేసి, అనుమతి తీసుకోవాలి.
- ప్రైవేటు, పంచాయతీ, మున్సిపాలిటీకి సంబందించిన స్థలాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసేవారు ముందుగా సదరు ప్రైవేటు స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ, మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. చుట్టుపక్కల నివసించే వారి అనుమతి కూడా పొందాలి.
- అగ్నిమాపక, విద్యుత్‌శాఖల అనుమతులు తీసుకోవాలి. వినాయక మండపాల వద్ద ఇసుక, నీరు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో దీపారాధన కారణంగా అగ్నిప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాంతివంతమైన లైట్ల వినియోగంలో షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వినాయక విగ్రహాల ఎత్తు, బరువు, పూజలు చేసే రోజుల సంఖ్య, నిమజ్జనం తేదీ, సమయం, మార్గం, నిమజ్జన ప్రదేశం, వాహనం వివరాలను విధిగా పోలీసుస్టేషన్ ఎస్‌హెచ్‌ఓకు తెలియజేయాలి.
- లౌడ్‌స్పీకర్లు, భద్రత కొరకు రాత్రిసమయాల్లో జాగ్రత్తలు, తీసుకోవాలి. వినాయక మండపాలు రోడ్లపై ఉండరాదు. రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. పూజలు, ఊరేగింపు సమయాల్లో రెచ్చగొట్టే నినాదాలు చేయరాదు. రంగులు చల్లుకోవడం, మందుగుండు సామగ్రిని పేల్చడం, మద్యం సేవించిన వారు మత్తుపదార్థాలు తీసుకున్న వారు ఆ ప్రాంతంలో లేకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి. అవాంఛనీయం ఘటనలు జరిగితే ఉత్సవకమిటీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాంటి అవకాశం ఉంటే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్లలో తెలియజేయాలి.

కరువుతీరా.. కృష్ణమ్మ..

(5వ పేజీ తరువాయి)

రిజర్వాయర్లు, చెరువులకు నీరు చేరనుంది. కాలువలో నీటి ప్రవాహం పరుగులు పెడుతున్న నేపథ్యంలో సాగుపై రైతుల్లో ఆసక్తి పెరిగింది.గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, ముందుచూపు లేమితో హంద్రీనీవా కాలువకు నిధుల్వికుండా జిల్లాలోని చెరువులు, జలాశయాలను ఎండబెట్టింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ముందుచూపుతో హంద్రీనీవా కాలువ ఆధునికీకరణకు భారీగా నిధులు విడుదల చేసి, వందరోజుల ప్రణాళికతో రాత్రింబవళ్లు పనులు చేయించి, పూర్తి చేసింది. ముందస్తు నీటి విడుదలతో సాఫీగా కృష్ణమ్మ వస్తోంది. దీంతో జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు ముందస్తుగానే జలకళ సంతరించుకుంటున్నాయి.

సాఫీగా నీటి ప్రవాహం

జీడిపల్లి జలాశయం నుంచి రెండో విడత కింద హంద్రీనీవా ప్రధాన కాలువలో నీరు వేగంగా, సాఫీగా సాగేందుకు ఆధునికీకరణ పనులు చేపట్టారు. ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికతో ఒకేసారి అన్ని ప్యాకేజీల్లో రూ. రూ.936.70 కోట్ల అంచనాతో లైనింగ్ పనులు పూర్తి చేసి, చరిత్ర సృష్టించింది. కాలువలో గతంలో నెమ్మదిగా వెయ్యి క్యూసెక్కులకు మించి నీరు ప్రవహించేదికాదు. ప్రస్తుతం 2,520 క్యూసెక్కుల మేర నీరు ప్రవహించేలా లైనింగ్ వేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండోదశ ప్రధాన కాలువ కింద ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల పరిధిలో ప్రధాన కాలువ ఆధునికీకరణ పనులు దాదాపుగా పూర్తి చేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ వస్తోంది. కాలువ ఆధునికీకరణతో వేగంగా కాలువలో నీరు పారుతూ జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లు గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లితో పాటు 168 చెరువులను 45 రోజుల్లో నింపేలా ప్రణాళికతో హంద్రీనీవా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈనెల 17న జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండోదశ ప్రధాన కాలువకు నీరు వదలితే గురువారం నాటికి పుట్టపర్తి నియోజకవర్గం దాటి పుంగనూరు ఉపకాలువలో రెండో ఎత్తిపోతల పంపులు దాటేసి చెర్లోపల్లి రిజర్వాయర్ వైపు దూసుకుపోతోంది. రిజర్వాయర్లతోపాటు చెరువులు నింపే ప్రక్రియ కొనసాగుతోంది.

పరవళ్లు తొక్కుతూ..

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు ఉపకాలువలో 800 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. బుక్కపట్నం చెరువుకు నీరు వదిలారు. అదే మండలంలోని మారాల మారాల జలాశయం సామర్థ్యం 0.483 టీఎంసీలు కాగా, వంద క్యూసెక్కులు వదులుతున్నారు. కదిరి మండలం చెర్లోపల్లి జలాశయం 1.608 టీఎంసీలు సామర్థ్యం ఉంటే 400 క్యూసెక్కులు వదిలారు. పుంగనూరు ఉపకాలువకు (పీబీసీ) ఈనెల 17న నీటిని విడుదల చేశారు. మడకశిర ఉపకాలువ గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.913 టీఎంసీలు కాగా, మరో మూడు రోజుల్లో నీటిని విడుదల చేసి పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లో చెరువులకు వదలనున్నారు. ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో వందలాది చెరువులను నింపనున్నారు. జిల్లాలో గతంలో ఎప్పుడులేనంత ముందుగా కాలువల్లో నీటి ప్రవాహంతో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. దీంతో రబీలో సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు తాగునీటి కష్టాలకు చెక్‌పడే అవకాశం ఉంది. ఇదంతా ప్రభుత్వం ముందుచూపుతోనే సాధ్యమైందని జిల్లా ప్రజలు ఆందనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఎకరానికీ

నీరిస్తాం

ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

మారాల రిజర్వాయర్‌కు నీటి విడుదల




మారాల రాజర్వాయర్‌కు హారతి ఇస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

బుక్కపట్నం/కొత్తచెరువు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువ నీటితో నియోజకవర్గంలోని రిజర్వాయర్లు, చెరువులు నింపి ప్రతి ఎకరాకు నీరిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలిసి బుక్కపట్నం మండలంలోని మారాల రిజర్వాయర్‌కు హంద్రీనీవా కాలువ ద్వారా ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. మామిళ్లకుంట సమీపంలో కాలువలో కృష్ణాజలాలకు పూజ చేశారు. అనంతరం గంగమ్మకు సారె సమర్పించారు. ఆ తర్వాత మారాల రిజర్వాయర్‌లో జలహారతి ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరువు జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్లన్నింటినీ నింపి ముఖ్యమంత్రి చంద్రబాబు అపర భగీరథుడిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువులు, రిజర్వాయర్లను నింపుతామని అన్నారు. మారాల రిజర్వాయర్‌ను పూర్తిగా నింపుతామన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల హామీ మేరకు రిజర్వాయర్లు, చెరువులకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ రాజాస్వరూప్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ వెంకటేశ్వర శెట్టి, టీడీపీ బుక్కపట్నం కన్వీనర్ చింతా మల్లిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్, సింగిల్ విండో అధ్యక్షుడు చెన్నకిష్ట, సీనియర్ నాయకుడు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

పచ్చబొట్లు..!

● జీబీసీ కింద జోరుగా వరి నాట్లు



నారు కట్టలతో నిండిన మడులు

విడపనకల్లు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు బ్రాంచ్ కాలువ (జీబీసీ)కింద వరి నాట్లు జోరందుకున్నాయి. గడేకల్లు, ఆర్ కొట్టాల, విడపనకల్లు, అంచనహాలు, డొనేకల్లు, కరకముక్కల, వేల్పుమడుగు, పాల్తూరు గ్రామాల్లో రైతులు వరి సాగు ప్రారంభించారు. రైతులు వివిధ ప్రాంతాల నుంచి వరి నారును కొనుగోలు చేసుకుని విడపనకల్లు మండలానికి తెచ్చుకుంటున్నారు. కొంత మంది ఎద్దులతోను, మరి కొంత మంది రైతులు ట్రాక్టర్లుతోను పాక మడక సేద్యం చేస్తున్నారు. మహిళలు జానపదగేయాలు ఆలపిస్తూ వరి నాట్లు వేస్తున్నారు. దీంతో పొలాలన్నీ లేత ఆకు పచ్చగా మారుతున్నాయి.





వరి నాట్లు వేస్తున్న మహిళలు, ఎద్దులతో పాక మడక వేస్తున్న రైతు

ఉల్లాసంగా ఉట్టికొట్టే వేడుక




వేడుకలలో భక్తజన సందోహం
ఇన్‌సెట్‌లో స్వామి, అమ్మవారు

ఉరవకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆమిద్యాలలో ఉట్టికొట్టే వేడుకను గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. పెన్నహోబిలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఉట్లమాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు. భక్తులు ఆసక్తిగా తిలకించారు.

లీప్‌యాప్‌లోనే బదిలీ దరఖాస్తు: డీఈఓ

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అంతర్‌జిల్లా బదిలీలకు టీచర్లు లీప్ యాప్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ప్రసాద్‌బాబు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం అంతర్‌జిల్లా బదిలీలకు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఆ మార్గదర్శ కాల మేరకు స్పౌజ్, మ్యూచువల్ ప్రతిపాదన కింద లీప్‌యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 24వరకు బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేసిన దరఖాస్తులను ఈనెల 24కి ఆయా ఎంఈఓలకు అందజేయాలన్నారు. ఎంఈఓలు ఈనెల25 లోగా వాటిని పరిశీలించి డీఈఓ కార్యాలయానికి పంపాలన్నారు. వాటిని ఈనెల 26లోగా పరిశీలించి, రాష్ట్రశాఖకు పంపుతామన్నారు. అర్హతలు, మార్గదర్శకాలను డీఈఓ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈఓ వెల్లడించారు.

బీఎస్‌ఎన్‌ఎల్ కొత్త ఆఫర్

రూ.400లకే ట్రిపుల్‌ప్లే ఫైబర్‌టీవీ బేసిక్‌ప్లాన్

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బీఎస్‌ఎన్‌ఎల్ సంస్థ వినియోగదారులకు సరికొత్త ఆఫర్ ప్రకటించింది. కేవలం రూ.400లకే సరికొత్త ట్రిపుల్ ప్లే (ఎఫ్‌టీటీహెచ్)ఫైబర్ టీవీ బేసిక్‌ప్లాన్ ప్రవేశపెట్టినట్లు అనంతపురం బిజినెస్ టెలికాం జనరల్ మేనేజరు షేక్‌ముజీబ్‌పాషా గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈప్లాన్ ద్వారా అపరిమిత ఇంటర్నెట్, 44తెలుగు పేచానల్స్‌తోపాటు 9ఓటీటీలు కూడా పొందడానికి అవకాశం ఉందన్నారు. లోకల్ కేబుల్ ఆపరేటర్లు బీఎస్‌ఎన్‌ఎల్‌లో టిప్‌గా నమోదు చేసుకొని ఇప్పటికే ఉన్న ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ కస్టమర్లను బీఎస్‌ఎన్‌ఎల్‌కు మార్చడంతోపాటు కొత్త ఫైబర్ కనెక్షన్‌లను కూడా అందించవచ్చన్నారు. ఆసక్తిగల లోకల్‌కేబుల్ ఆపరేటర్లు అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురం, కదిరి, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి పట్టణాలలో తమకు సమీపంలో ఉన్న బీఎస్‌ఎన్‌ఎల్ డివిజనల్ కార్యాలయం లేదా జిల్లాకేంద్రంలో ఉన్న పీజీఎం కార్యాలయంలో సంప్రదించి ఈకొత్త ప్లాన్ పొందవచ్చన్నారు. శుక్రవారం నుంచే టిప్ మేళాలు నిర్వహిస్తామన్నారు.

ముచ్చటగా ముగ్గురే



శిక్షణకు హాజరైన జడ్పీటీసీ సభ్యులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రజాప్రతినిధులను చైతన్యం చేసేందుకు నిర్వహిస్తున్న మార్పు ద్వారా విజేతలు కార్యక్రమానికి ఆఖరి రోజు ముగ్గురే హాజరయ్యారు. స్థానిక జడ్పీ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో మహిళా ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తొలి రోజు మంగళవారం ఇద్దరు, రెండో రోజు నలుగురు మాత్రమే హాజరయ్యారు. ఆఖరి రోజు గురువారం విడపనకల్లు ఎంపీపీ, కదిరి, గాండ్లపెంట జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు. కొందరు జడ్పీ కార్యాలయ ఆవరణలోనే తిరుగుతున్నా.. శిక్షణకు మాత్రం హాజరు కాలేదు.

నానో ఎరువులతో మంచి ఫలితాలు

ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఉమాదేవి



మాట్లాడుతున్న ఉమాదేవి

అనంతపురం అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పంటల్లో నానో ఎరువుల వాడకంతో మంచి ఫలితాలు వస్తాయని ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఉమాదేవి సూచించారు. స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యాన అధికారులు, ఉద్యాన సహాయకులకు నానో యూరియా, డీఏపీ వాడకం ద్వారా కలిగే ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సాధారణ యూరియా, డీఏపీ పంటల వారిగా ఏఏ మోతాదులో వాడుతారో అంతకంటే తక్కువ మోతాదులో నానో యూరియా, డీఏపీ వాడినా సరిపోతుందన్నారు. నానో ఎరువులు లిక్విడ్(ద్రవ) రూపంలో ఉండటంతో తగిన మోతాదులో పంటలకు పలు దశల్లో పిచికారీ చేసుకోవాలన్నారు. నానో ఎరువుల వాడకం సులభంగా ఉండటంతోపాటు రవాణా, ఇతర ఖర్చులు తగ్గుతాయ న్నారు. కార్యక్రమంలో ఉద్యాన ఏడీ దేవానంద్, కోరమాండల్ ప్రతినిధులు గోవిందరావు, మోహబూబ్ అలీ, స్వరూప్, నాయుడు, వెంకటేష్, శివకుమార్ పాల్గొన్నారు.

రైళ్ల రద్దు

గుంతకల్లు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఆగ్నేయ రైల్వేలోని ఖరగ్‌పూర్ రైల్వే డివిజన్ షాలిమార్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా రెండు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. షాలిమార్-వాస్కోడిగామా (వయా గుంతకల్లు) (18047) రైలును నవంబరు నెల 17న, దీని తిరుగు ప్రయాణపు రైలు (18048)ను నవంబరు 20న రద్దు చేసినట్లు తెలిపారు. ఈ రైలును అక్టోబరు 31, నవంబరు 13, 16, 18 తేదీల్లో సంత్రగాచి-షాలిమార్ సెక్షన్‌లో పాక్షికంగా రద్దుపరచనున్నట్లు తెలిపారు.

ఈ ప్రమోషన్ మాకొద్దు

జూనియర్ అసిస్టెంట్ల గగ్గోలు
మరో ఉద్యోగోన్నతి ఆలస్యమవుతుందనే..
గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్లకు కౌన్సెలింగ్ ప్రారంభం



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీపీఓ నాగరాజనాయుడు



డీపీఓ నాగరాజనాయుడును సన్మానిస్తున్న ఉద్యోగోన్నతి పొందిన కార్యదర్శులు

అనంతపురం న్యూటౌన్ ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తమకు గ్రేడ్-3 కార్యదర్శిగా ప్రమోషన్ వద్దని పలువురు జూనియర్ అసిస్టెంట్లు గగ్గోలు పెడుతున్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. దీంతో దాదాపు 8 సంవత్సరాలుగా ప్రమోషన్ కోసం ఎదురు చూసిన గ్రేడ్-4 కార్యదర్శులు(జాబితాలో పేరున్న వారు) ఆనందంలో మునిగిపోయారు. అయితే నిబంధనల ప్రకారం జూనియర్ అసిస్టెంట్స్ కోటా కింద కూడా అర్హులైన సిబ్బందికి గ్రేడ్-3 ప్రమోషన్ల జాబితాలో చోటు కల్పించారు. దీంతోనే అసలైన సమస్య ఏర్పడింది. జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందితే తర్వాత డిప్యూటీ ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి లభించే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ప్రస్తుతం గ్రేడ్-3 ప్రమోషన్ తీసుకుంటే అక్కడి నుంచి గ్రేడ్-2, గ్రేడ్-1 కార్యదర్శులుగా ప్రమోషన్ పొందిన తర్వాతే డిప్యూటీ ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి పొందే అవకాశం వస్తుంది. ఈలోపు చాలా మంది ఉద్యోగ విరమణ పొందే పరిస్థితి ఉంటుంది. ఈనేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ప్యానల్ నుంచి గ్రేడ్-3 ప్రమోషన్‌కు ఏ ఒక్కరు ఇష్టంగా లేరని కౌన్సెలింగ్ వద్ద గుసగుసలు వినిపించాయి.

జాబితా తయారీ సమయంలోనే..

గ్రేడ్-3 కార్యదర్శిగా ప్రమోషన్లకు సంబంధించి సీనియార్టీ జాబితా తయారు చేసే సమయంలోనే ఈ సమస్య తలెత్తింది. దీంతో ఆసక్తి లేని వారిని జాబితా నుంచి తొలగించి, గ్రేడ్-4 కార్యదర్శుల్లో అర్హత ఉన్నవారిని చేర్చి, కలెక్టర్ ఆమోదానికి జాబితా పంపినట్లు సమాచారం. దాన్ని కలెక్టర్ తిరస్కరించడంతో జూనియర్ అసిస్టెంట్లను కూడా చేర్చి మొత్తం 49 మందితో జాబితా తయారు చేసి కలెక్టర్ ఆమోదం పొందారు. ఈక్రమంలోనే గురువారం కౌన్సెలింగ్‌కు శ్రీకారం చుట్టారు. కాగా జూనియర్ అసిస్టెంట్లు గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్లకు ఇష్టంగా లేరన్న సమాచారాన్ని కలెక్టర్‌కు వివరించడంలో డీపీ ఓ కార్యాలయ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జూనియర్ అసిస్టెంట్లు మాత్రం గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్ తీసుకొనే పరిస్థితులు లేవన్న చర్చ జరుగుతోంది.

డీపీఓ, ఏఓకు సన్మానం

'గత 20 ఏళ్లుగా ఉద్యోగం చేస్తున్నా ప్రమోషన్ రాకపోవడంతో ఇంక అది కలే అనుకున్నాం. కానీ ఇప్పుడు గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి లభిస్తుండటం సంతోషకరమని పలువురు గ్రేడ్-4 కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగోన్నతి ఉత్తర్వులు పొందిన తర్వాత డీపీఓ చాంబర్‌లో డీపీఓ నాగరాజనాయుడు, ఏఓ నాగరాజును శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

వడ్డీ వ్యాపారి అరెస్టు

జిల్లా నుంచి బహిష్కరిస్తాం: డీఎస్పీ



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీ వేధింపుల కేసులో ప్రధాన నిందితుడు సాకే రాజశేఖర్ అలియాస్ ఎర్రగుంట రాజాను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హేమంత్‌కుమార్ వెల్లడించారు. పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురానికి చెందిన సాకే రాజశేఖర్ అలియాస్ ఎర్రగుంట రాజా వడ్డీవ్యాపారం చేస్తుంటాడు. వడ్డీ చెల్లించని వారిని తన గుంపుతో కలిసి బెదిరించడం, దాడులు చేయించడం, దౌర్జన్యంగా డబ్బు వసూలు చేయడం వంటి హింసాత్మక కార్యకలాపాలు పాల్పడుతుండేవాడు. ఈ క్రమంలో గతనెల 23న శాంతినగర్‌కు చెందిన చేనేత కార్మికుడు రమణ, ఆయన భార్య భారతి ఇంటిపై ఎర్రగుంట రాజా.. తన అనుచరులతో దాడి చేసి బాధిత కుటుంబాన్ని తీవ్రంగా బెదిరించాడు. రూ.7వేలు వసూలు చేశాడు. అప్పట్లో బాధితురాలు భారతి ఫిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఇదివరకే ఆరుగురిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు ఎర్రగుంట్ల రాజా పరారీలో ఉండేవాడు. గురువారం పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆర్చ్ వద్ద ఉన్న అతడిని అరెస్టు చేసి, మొబైల్ ఫోన్, రూ.కోటి విలువ చేసే భూ సంబంధిత రిజిస్ట్రేషన్‌పత్రం, రూ.10లక్షల రెండు ప్రాంసరీ నోట్లు, రూ.2,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టణంలో అధిక వడ్డీవ్యాపారం, దాడులు, బెదిరింపులు, హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుని, రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. పీడీయాక్ట్‌తో పాటు జిల్లా బహిష్కరణ కూడా చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. కాగా, ఎర్రగుంట రాజాపై ఇప్పటికే పలు హత్య, వడ్డీ వ్యాపార దాడుల కేసులు నమోదయ్యాయనీ, రౌడీషీట్ కూడా ఉందన్నారు. ధర్మవరం, పెనుకొండ ప్రాంతాల్లో ఆరు కేసులు నమోదయ్యాయని డీఎస్పీ వివరించారు. సమావేశంలో సీఐ రెడ్డప్ప, సిబ్బంది రాజప్ప, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

కళ్యాణదుర్గం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు



చంద్రాయుడు, కళ్యాణదుర్గం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త

అనంతపురం అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వరుస వర్షాల నేపథ్యంలో పంటలకు సోకిన పలు రకాల తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కళ్యాణదుర్గం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు పేర్కొన్నారు. పూత, కాయదశలోని వేరుశనగ పంటలో వేరుకుళ్లు, ఆకుమచ్చ తెగులు తోపాటు ఆకులను తినే లద్దె పురుగు ఆశించిందన్నారు. వీటి నివారణకు 400 మి.లీ, హెక్సాకొనజోల్, 200 మి.లీ, థయాక్లోప్రిడ్‌ను కలిపి ఎకరాలో పిచికారి చేసుకోవాలన్నారు. కంది పంటలో వేరుకుళ్లు, పోషక లోపాల నివారణ కోసం ఎకరాకు 300 గ్రాముల సాఫ్, ఎకరాకు కేజీ మల్టీకేను పిచికారీ చేసుకోవాలన్నారు. ఆముదంలో పాముచార, ఆకుతినే లద్దెపురుగు, ఎండు తెగులు నివారణ కోసం 300 గ్రాముల సాఫ్, ఎకరాకు 80 గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్‌ను పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు, ఆకు పొడ తెగులు, పోషక లోపాల నివారణ కోసం ఎకరాకు 400 మి.లీ, హెక్సాకొనజోల్, 80 గ్రాముల ఎమాహెక్టిన్ బెంజోయేట్‌ను పిచికారీ చేయాలన్నారు. పోషకాలలోపం నివారణ కోసం ఎకరాకు కేజీ మల్టికేగానీ, ఫార్ములా-4నుగానీ పిచికారీ చేయాలన్నారు. పత్తిలో పొగాకుగానీ, ఆకు తినే లద్దె పురుగులు, రసం పీల్చే పురుగుల నివారణ కోసం ఎకరాకు 400 మి.లీ, హెక్సాకొనజోల్, 200 మి.లీ, సైనిటెరామ్‌గానీ, 200 మి.లీ, సైరోటెట్రామేట్‌నుగానీ పిచికారీ చేసుకోవాలన్నారు. టమోటాలో కాయ మచ్చ తెగులు, వేరుకుళ్లు, పొడ తెగులు, కాయ తొలుచు పురుగు నివారణ కోసం ఎకరాకు 350 మి.లీ, కోనిక, 200 మి.లీ, నొవల్యూరాన్‌ను పిచికారీ చేసుకోవాలని సూచించారు.

మాజీ సైనికుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక కొవ్వూర్‌నగర్‌లోని జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో మాజీ సైనికులు, వీరనారుల సమస్యలపై గురువారం పరిష్కారవేదిక నిర్వహించారు. ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప, మద్రాస్ రెజిమెంటల్ ఆర్మీ అధికారులు సుబేదార్ దొడ్ల రమేష్, హవల్దార్లు అనీష్, ప్రతాప్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు. నార్పలకు చెందిన ఆర్మీ జవాన్ వెంకటసుబ్బయ్య గతేడాది డిసెంబరులో జమ్మూకాశ్మీర్‌లోని దేశ సరిహద్దుల్లో సైనిక విధులు నిర్వహిస్తూ అమరుడయ్యారనీ, మద్రాస్ రెజిమెంట్, ఆర్‌ఆర్ రెజిమెంట్ల నుంచి క్యాజువాలిటీ క్లాసిఫికేషన్ రికార్డులు జిల్లాకు రాలేదని జవాన్ భార్య గాండ్ల లీలావతి అర్జీ అందజేశారు. రికార్డులను త్వరలో ఇక్కడికి చేరుస్తామని మద్రాస్ రెజిమెంటల్ అధికారులు బదులిచ్చారు. మొత్తం 20 అర్జీలు రాగా.. ఇందులో అన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.. మాజీ సైనికులు, వీరనారులకు పారా లీగల్ శంకర్, న్యాయవాది శశికళ ఉచిత న్యాయసేవలు అందిస్తారన్నారు. మాజీ సైనికులు, వితంతువుల సమస్యలకు సంబంధించిన పార్ట్-11 ఆర్డర్, పెన్షన్ ఇతర సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సైనిక సంక్షేమశాఖ ఉద్యోగులు గిరీష్, బాబాఫకృద్దీన్, అమర్‌నాథ్ లాల్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన

అనంతపురం క్రైం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈనెల 23వ తేదీన సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో ఎంపికైన పురుష, మహిళ అభ్యర్థులకు ఈనెల 23న ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయం వద్ద చేపట్టే వెరిఫికేషన్‌కు అభ్యర్థులు దరకాస్తులతో జతపరిచిన అన్ని ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 4 ఫొటోలు తెసుకురావాలని సూచించారు.

బి.పెడ్ ఫలితాలు విడుదల

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఆగస్టు నెలలో జరిగిన బి.పెడ్. నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. వీసీ అనిత, పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీరాములు నాయక్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాలు శుక్రవారం నుంచి జన్మభూమి పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. మొత్తం 70మంది విద్యార్థులు పరీక్ష రాయగా 60మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రీవాల్యూయేషన్ వ్యక్తిగత ధ్రువీకరణ కోసం దరఖాస్తు సమర్పించడానికి సెప్టెంబరు ఆరో తేదీని చివరి గడువుగా తెలిపారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

అనంతపురం క్రైం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ఎరువుల దుకాణాలపై విజిలెన్స్, వ్యవసాయశాఖల అధికారులు గురువారం దాడులు చేశారు. రాయదుర్గం మండలంలోని మైలార లింగేశ్వర ట్రేడర్స్, శ్రీరాఘవేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. స్టాక్ నిల్వల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించలేదని గుర్తించా రు. రూ.1.26 లక్షల విలువైన 4.20 మెట్రిక్కు టన్నుల ఎరువులు విక్రయించకూడదంటూ నోటీసులు జారీ చేశారు. తర్వాత బొమ్మనహాళ్ మండలంలోని దేవగిరి రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. యూరియా పంపిణీ గురించి విచారించి, స్టాక్ నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వాసుప్రకాష్, ఎస్ఐ గోపాలుడు, రాయదుర్గం ఏఎంఓ అహ్మద్‌బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెకానిక్ దారుణహత్య



ధనుంజయ (ఫైల్)

ధర్మవరం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎల్‌పీ సర్కిల్‌లోని రైల్వే ఫ్లైఓవర్ కింద గురువారం తెల్లవారుజామున మెకానిక్ ధనుంజయ(26)ను తలపై సిమెంటు ఇటుకతో బాది దారుణంగా హత్య చేశా రు. వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన ధనుంజయ మెకానిక్. అతడికి భార్య శృతి, కుమారుడు నందవర్ధన్, కుమార్తె మధుశ్రీ ఉన్నారు. కొంతకాలం క్రితం ధనుంజయతో గొడవపడి భార్య పుట్టినిల్లు బళ్లారికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ధనుంజయను గుర్తుతెలియనివారు దారుణంగా హత్య చేశారు. స్థానికుల సమాచారంతో సీఐ నాగేంద్రప్రసాద్.. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ధనుంజయ తల్లి లక్ష్మీనారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.


అర్హులకు పింఛన్లు పునరుద్ధరిస్తాం

- డీఆర్‌డీఏ పీడీ శైలజ

అనంతపురం అర్బన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనారోగ్యం, దివ్యాంగుల కేటగిరిల్లో పింఛన్లు తీసుకుంటున్నవారి అర్హతలను ఈ ఏడాది జనవరి నుంచి ప్రత్యేక వైద్య బృందాలతో రీ వెరిఫికేషన్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి దాకా నిర్వహించిన పునఃపరిశీలనలో కొందరు పింఛన్‌దారులకు వైకల్య శాతం, వ్యాధి తీవ్ర తగ్గడంతో వారి పింఛన్ కేటగిరీని మార్చినట్లు తెలిపారు. అలాగే 40 నుంచి 80 శాతం వైకల్యం ఉండి తీవ్రమైన అనారోగ్యం లేకపోయినా రూ.15వేలు పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారుల కేటగిరీని కూడా రూ.6వేల పింఛన్‌కు మార్చినట్లు తెలిపారు. 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండటంతో పాటు 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారిని వృద్ధాప్య పింఛన్ కేటగిరికి మార్చినట్లు వెల్లడించారు. 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండి, 60 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన వారికి నోటీసులు జారీ చేసి, వారి పింఛన్ల రద్దుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. వీరిలో అర్హులైన దివ్యాంగులుంటే స్థానిక ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు తగిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మానసిక వైకల్యం కలిగిన 18 సంవత్సరాలవయస్సులోపు పిల్లలకు యథాతథంగా పింఛన్ ఇస్తామని తెలిపారు. నోటీసులు అందుకున్న 30 రోజుల్లోపు నేరుగా ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయండి

- ముఖ్యమంత్రికి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి వినతి



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న ఒంటేరు శ్రీనివాసులురెడ్డి

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): టీచర్లకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుచేసి ప్రమోషన్లకు ఇబ్బంది లేకుండా చూడాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి సీఎం చంద్రబాబును కలిశారు. కొన్ని సాంకేతిక కారణాలతో ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకాక దశాబ్దాలుగా టీచర్లకు ప్రమోషన్లు అందకుండాపోతున్నాయన్నారు. ఇతరశాఖలలో రెండు, మూడు ప్రమోషన్లు తీసుకొని రిటైర్డ్ అవుతుంటే టీచర్లు మాత్రం ప్రమోషన్ లేకుండా రిటైర్డ్ అవుతున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమలు చేసి టీచర్లకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినటు ఒంటేరు తెలిపారు.

అమెరికా సంస్థతో ఎస్కేయూ ఎంఓయూ



ఒప్పంద పత్రాలు అందుకుంటున్న వీసీ అనిత తదితరులు

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): క్వాంటం టెక్నాలజీని ముందుకు తీసుకువెళ్లేందుకు అమెరికాకు చెందిన క్వినోసిస్ సంస్థతో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. సంస్థ ప్రతినిధి డా.వల్లూరి మహేశ్వరరావు, వర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు అవగాహన ఒప్పంద ప్రతాలపై గురువారం యూనివర్సిటీలో సంతకాలు చేశారు. ఈసందర్భంగా వీసీ అనిత మాట్లాడుతూ ఈ భాగస్వామ్యంతో పరిశోధన, అభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, పారిశ్రామికత, ఆవిష్కరణ సహకారం, పరిశ్రమ-సంబంధిత పాఠ్యక్రమ అభివృద్ధి, సంయుక్త కార్యక్రమాలు వంటి విభాగాల్లో కలిసి పని చేస్తామన్నారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో చర్చాగోష్ఠి నిర్వహించారు. కార్యక్రమంలో రెక్టార్ వెంకటనాయుడు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అంజనేయులు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ శోభలత, ఈవెంట్ కన్వీనర్ ఆచార్య రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన కొత్త చైర్మన్లు



గడిపూటిని ఆలింగనం చేసుకున్న మంత్రి నారా లోకేశ్



మంత్రి లోకేశ్‌కు మొక్కను అందజేస్తున్న స్వప్న

అనంతపురం క్రైం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన జిల్లాకు చెందిన గడిపూటి నారాయణస్వామి, స్వప్న వేర్వేరుగా మంత్రి నారా లోకేశ్‌ను విజయవాడలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గడిపూటి నారాయణస్వామిని మంత్రి లోకేశ్ ఆలింగనం చేసుకుని అభినందించారు. అదేవిధంగా వీర శైవ లింగాయత, లింగ బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న కూడా మంత్రి లోకేశ్‌ను కలిసి తనకు పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

'25లోపు ప్రగతి నివేదికలు సమర్పిస్తాం'

న్యూస్‌నెట్‌వర్క్,(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ శాఖల ప్రగతి నివేదికలను ఈనెల 25వతేదీలోపు పూర్తిచేసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చర్చించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడారు. 45 శాఖలనుంచి డేటా పాదర్శకంగా సేకరిస్తున్నామని తెలిపారు. 25వ తేదీలోగా నివేదికలు పూర్తి స్థాయిలో అందజేస్తామని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సచిన్ రహార్, సీపీఓ అశోక్‌కుమార్, డీపీఆర్వో బాలకొండయ్య, హౌసింగ్ పీడీ శైలజ, ఐసీడీఎస్ పీడీ నాగమణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

● ఇంజనీరింగ్ విద్యార్థులకు జేఎన్‌టీయూఏ వీసీ సూచన



మాట్లాడుతున్న జేఎన్‌టీయూఏ వీసీ సుదర్శన్‌రావు

అనంతపురంరూరల్,ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జేఎన్‌టీయూఏ వీసీ సుదర్శన్‌రావు సూచించారు. ఇటుకలపల్లి సమీపంలోని అనంత లక్ష్మీ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇండక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జేఎన్‌టీయూఏ వీసీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి ఇంజనీరింగ్ పూర్తి చేసిన వారికి బయట అపారమైన అవకాశాలున్నాయన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బట్టీ పట్టి చదివే విధానానికి స్వస్తి చెప్పి.. ప్రతీది అర్థం చేసుకుని చదవాలని, అప్పుడే మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను దృష్టిలో ఉంచుకుని క్వాంటం కంప్యూటింగ్, రతన్ టాటా ఇన్నోవేషన్ వంటి వాటిని అందుబాటులోకి తీసుకొచ్చాయనిఅన్నారు. 2026మొదటికి అంతా అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ అందుబాటులోకి వస్తుందన్నారు. కళాశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలున్నాయని.. సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల చైర్మన్ అనంతరాముడు, వైస్ చైర్మన్ రమేష్‌నాయుడు, ప్రిన్సిపాల్ శ్రీనివాసలు, స్కిల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ సురేంద్రనాయుడు, హెచ్‌అండ్‌ఎస్ విభాగాధిపతి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'వర్సిటీ అభివృద్ధికి అందరి తోడ్పాటు ఉండాలి'

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): విశ్వవిద్యాలయం అభివృద్ధికి బోధన, బోధనేతర సిబ్బందితో పాటు అందరి ముఖ్యమని జేఎన్‌టీయూ వైస్ చాన్సలర్ సుదర్శన్‌రావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి కాన్ఫరెన్స్‌హాలులో గురువారం ఆయన రిజిస్ట్రార్ కృష్ణయ్య, ఓఎస్‌డీదేవన్నతో కలసి వర్సిటీ ఆవిర్భావ దినోత్సవం గురించి డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, వైస్ ప్రిన్సిపాళ్ల తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో పూర్వపు ఉపకులపతులను గుర్తు చేస్తూ వారి చేసిన సేవలను కొనియాడారు. అలాగే టీచింగ్, నాటీచింగ్ సేవలను కొనియాడారు. వారికి వర్సిటీ అన్ని సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. వర్సిటీ అభివృద్ధికి, సాంకేతిక రంగంలో మరింత ముందుకు వెళ్లి విశ్వవిద్యాలయం ఖ్యాతిని పెంపొందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు భానుమూర్తి, నాగప్రసాద్‌నాయుడు, దుర్గాప్రసాద్, ఈశ్వర్‌రెడ్డి, వైశాలి ఘోర్పడే, కిరణ్మయి, సుజాత, ప్రశాంతి, శోభాబిందు, పద్మసువర్ణ, శివకుమార్‌తో పాటు కోఆర్డినేటర్లు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వర్సిటీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ఆయా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర ఎన్జీఓ ప్రెసిడెంట్ విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి డీవీరమణను గురువారం వారు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వర్సిటీ నాన్ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమ్మప్ప, ప్రధాన కార్యదర్శి మారుతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు, టైంస్కేల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌నాయుడు, ప్రధానకార్యదర్శి సంజీవప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

శింగనమల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏడీ రాఘనాథ్ గురువారం ప్రకటనలో తెలిపారు. స్థానిక సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేస్తున్న సందర్భంగా మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సపరాను నిలిపివేయన్నుట్లు చెప్పారు. ప్రజలు గమనించాలని కోరారు.

యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని మహిళా వసతి గృహంలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వర్సిటీ వైస్‌చాన్సలర్ అనిత హాజరై ర్యాగింగ్ వల్ల కలిగే నష్టాలను విద్యార్థినిలకు వివరించారు. ర్యాగింగ్ దూరంగా ఉండాలని సూచించారు. రిజిస్ట్రార్ రమేష్‌బాబు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలల ప్రిన్సిపాల్ అంజనేయులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మీ సమస్య-మా బాధ్యత

రామగిరి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని మాదాపురం గ్రామంలో టీడీపీ నాయకులు, అధికారులు కలిసి మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రాలను వారికి అందజేశారు. టీడీపీ సీనియర్‌నాయకులు ఎల్‌నారాయణచౌదరి, రామ్మూర్తినాయుడు, మండల కన్వీనర్ సుధాకర్, మాజీ ఎంపీపీ వరందామయాదవ్, సర్పంచ్ గంగమ్మ, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ పోతన్న, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కనగానపల్లి: కేఎన్ పాళ్యం గ్రామంలో టీడీపీ నాయకులు మీసమస్య- మాబాధ్యతను నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సుధాకర్ చౌదరి, టీడీపీ మండల కన్వీనర్ యాతం పోతులయ్య క్లస్టర్ ఇన్‌చార్జి బిల్లే దాము, నాయకులు పాల్గొన్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్‌ఏను రెన్యువల్ చేయాలి

నార్పల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఆర్డీటీకి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగులేషన్ యాక్ట్ (ఎఫ్‌సీఆర్‌ఏ) ను అమలు చేయాలని కోరుతూ దుర్గం గ్రామ ఆర్డీటీ మహిళలు, సంఘాల సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలకేంద్రంలో గురువారం తహసీల్దార్ అరుణకుమారిని కలిసి వినతి పత్రం అందజేశారు. సర్పంచ్ సాకే రామాంజనేయులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాల్లో అనేక సేవలందిస్తున్న ఆర్డీటీకి ఎఫ్‌ఆర్‌ఏను రెన్యువల్ చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు ప్రభుదాస్, అమీర్‌బాషా, పెద్దక్క, పార్వతి, కుల్లాయమ్మ, వెంకటమ్మ, నాగలక్ష్మీ, అంజినమ్మ, కాటమ్మ తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దుర్గం మహిళలు

అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నాం

● గొరిదిండ్ల విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

● సొంతగ్రామంలో సబ్‌స్టేషన్ నిర్మించలేని అసమర్థుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అని విమర్శ


సబ్‌స్టేషన్ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పరిటాలసునీత

ఆత్మకూరు ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తాము అభివృద్ధి అంటే ఎంటో చేతల్లో చూపిస్తున్నామని ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మండలంలోని గొరిదిండ్ల గ్రామంలో రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించిన విద్యుత్ సబ్‌స్టేషన్‌ను గురువారం ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి చూపించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తోపు సోదరులు కమీషన్ల కక్కుర్తితో అభివృద్ధి పనులు నిలిపి వేశారన్నారు. అందులో భాగంగా మండలంలో సబ్‌స్టేషన్ల నిర్మాణాలు జరగకుండా ఆపేశారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో మాట్లాడి తోపుదుర్తి, గొరిదిండ్ల, సబ్‌స్టేషన్ల నిర్మాణం జరిగేలా చేశామన్నారు. వాటితో పాటు ముత్తువకుంట్ల, రాప్తాడు సబ్‌స్టేషన్ల పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా ప్రసన్నాయన పల్లి, మన్నీల, సోములదొడ్డి,దాదులూరు,మద్దులచెరువు,న్యామద్దల,ప్యాదిండి గ్రామాల్లో సబ్‌స్టేషన్ల మంజూరుకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. కనీసం సొంత గ్రామానికి సబ్‌స్టేషన్ నిర్మించలేని అసమర్థుడని విమర్శించారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్‌ఈ శేషాద్రిశేఖర్, డీఈ రమేష్, టీడీపీ మండల ఇన్‌చార్జి బాలాజీ, మండల కన్వీనర్ శ్రీనివాసులు, మార్కెయార్డు చైర్మన్ సుధాకర్, నాయకులు అనిల్ చౌదరి, శశాంక చౌదరి, శ్రీనివాస రెడ్డి, రవీంద్రారెడ్డి,బాలానాయక్, సందీప్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో మహిళలతో కలిసి ప్రయాణం..

గొరిదిండ్ల గ్రామంలో సబ్‌స్టేషన్ ప్రారంబోత్సవం అనంతరం అక్కడి నుంచి ఆత్మకూరు వరకు ఎమ్మెల్యే పరిటాల సునీత మహిళలతో కలసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి పథకం ఎలా ఉందని వారినడిగి తెలుసుకున్నారు. మహిళల కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మండలకేంద్రం వరకు ప్రయాణం చేసి అనంతరం అక్కడి పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి గ్రామాల్లో అభివృద్ధి పనులపై సమీక్షించారు. తర్వాత ఆమె అక్కడ పీఏబీఆర్ నుంచి తాగునీటి సరఫరా కోసం జరుగుతున్న పనులును పరిశీలించారు. అండర్ గ్రౌండ్ ట్యాంకు పనులను, ఓవర్ హెడ్ ట్యాంకు పనులను పరిశీలించి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్‌తో పనులు పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● అంగన్‌వాడీ వర్కర్ల నిరసన


గార్లదిన్నెలో మానవహారంగా ఏర్పడిన అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు

గార్లదిన్నె, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తమ సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు అఖిల భారత అంగన్‌వాడీ యూనియన్ పిలుపు మేరకు మండలకేంద్రంలోని బస్టాండ్ సర్కిల్లో గురువారం వారు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లామని, ఇంతవరకు ఎవరూ స్పందించలేదని వాపోయారు. ముఖ్యంగా తమకు కనీస వేతనాలు 26 వేలు చెల్లించాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు పాల్గొన్నారు.

● నార్పల: సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు మండలకేంద్రంలోని పంచాయతీ కార్యాలయం వద్ద నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు. ప్రాజెక్ట్ కార్యదర్శి శ్రీదేవి, మండలవ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

● శింగనమల: మండలకేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు, ఆయాలు నల్లదుస్తులు ధరించి నిరసన తెలిపారు. అలాగే మానవహారంగా ఏర్పడి ప్రభుత్వం వెంటనే తమ సమస్యల్ని పరిష్కరించాలని నినాదాలు చేశారు. తర్వాత ఐసీడీఎస్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు.

వంతెన నిర్మించే వరకు పోరాటం ఆగదు: సీపీఐ

న్యూస్‌నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి: నగరంలోని రిషిత పబ్లిక్ స్కూల్‌వద్ద బ్రిడ్జిను నిర్మించేంతవరకు తమ పోరాటం ఆగదని సీపీఎం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక తపోవనం రోడ్డుపై గురువారం ఆందోళన నిర్వహించారు. నగర కార్యదర్శి రామిరెడ్డి నాయకులు వలీ, రాజు, ఇర్ఫాన్, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

24 టెట్రా ప్యాకెట్ల స్వాధీనం

న్యూస్‌నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి: కర్ణాటకకు చెందిన 24 టెట్రా ప్యాకెట్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు 2వ పట్టణ సీఐ శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. అరవింద్‌నగర్‌లోని 21 స్పైస్ హోటల్ వద్ద గురువారం మధ్యాహ్నం 3 గంటలప్పుడు అశోక్‌నగర్‌కు చెందిన ఎల్లప్పగారి ప్రతాప్‌రెడ్డి అనే వ్యక్తి అక్రమంగా వాటిని తీసుకొచ్చినట్టు గుర్తించామన్నారు. వెంటనే పట్టుకుని స్వాధీనం చేసుకున్నామన్నారు. అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు వివరించారు.

బెట్టింగ్ యాప్‌లను నిషేధించాలి

అనంతపురం విద్య/క్లాక్‌టవర్ ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న ఆన్‌లైన్ బెట్టింగ్‌యాప్‌లను, ఇతర అసాంఘిక కార్యక్రమాల యాప్‌లను వెంటనే నిషేధించాలని ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షుడు అమర్‌యాదవ్ డిమాండ్ చేశారు. నగరంలోని సంఘం కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులు, యువకులు బెట్టింగ్‌యాప్‌లకు అలవాటుపడి సులభంగా డబ్బులు సంపాదించవచ్చనే ఆశతో తమజీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. ఈ క్రమంలో అప్పులపాలై వాటిని ఎలా తీర్చాలో తెలీక కొందరు ఆత్మహత్యలకు సైతం పాల్పడుతున్నారన్నారు. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బెట్టింగ్‌యాప్‌లను పూర్తిస్థాయిలో నిషేధించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు పార్థుడు, రమణ, నాగప్రేమానంద తదితరులు పాల్గొన్నారు.

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి: ఎస్‌ఐ

గార్లదిన్నె, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాల ఏర్పాటు చేసేందుకు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలని ఎస్‌ఐ మహమ్మాద్ గౌస్‌బాషా సూచించారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విగ్రహాలు ఏర్పాటు చేసేవారు ఐదుగురు కమిటీగా ఏర్పడి పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు ఏర్పాటు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. నిమజ్జనం రోజు బాణసంచా కాల్చడం, డీజేలు వినియోగించడంలాంటివి చేయరాదన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బస్సు సౌకర్యం కల్పించండి: ఏఐవైఎఫ్

గార్లదిన్నె, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో కమలాపురం, కొప్పలకండ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు శ్రీనాథ్‌చౌదరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కొప్పలకొండ, కమలాపురం గ్రామాలకు సుమారు 7 ఏళ్ల నుంచి ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపివేశారన్నారు. దీంతో ఆయా గ్రామాల్లోని ప్రజలు ఎక్కడికైనా ప్రయాణించాలంటే ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా మండలకేంద్రం, జిల్లాకేంద్రంలోని కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఎండీ రాముడు, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

రాప్తాడు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని మరూరు ఎస్సీ కాలనీలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటుకు గురువారం భూమి పూజ చేశారు. రాప్తాడు సీఐ హర్ష, మరూరు సహకార సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్ ముఖ్య అతిథిలుగా హాజరై భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో గ్రామస్థులు నారాయణస్వామి, కొండారెడ్డి, కేశవ, వీరనారప్ప, సూరి, వెంకట్రాముడు, కదిరప్ప, నరేష్, సుదర్శన్, డీలర్ నాగరాజు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి..

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కక్కలపల్లి పంచాయతీ ప్రజాశక్తి నగర్‌లో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి స్థానిక కూటమి నాయకులు గురువారం భూమిపూజ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జల్ జీవన్ మిషన్ పథకం కింద ట్యాంక్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు బండిశంకర్, సుధాకర్, కొండమీదరాయుడు, వలిప్రకాష్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు కనగానపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

కనగానపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే పరిటాల సునీత మండలకేంద్రంలో శుక్రవారం పర్యటించనున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ యాతం పోతలయ్య గురువారం ప్రకటనలో తెలిపారు. స్త్రీ నిధి రుణాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. అలాగే పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని చెప్పారు.

ట్రాన్స్‌కో ఏఈ బాధ్యతల స్వీకరణ

కనగానపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలో ట్రాన్స్‌కో రెగ్యులర్ ఏఈగా కొండారెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. గత రెండేళ్లుగా ఇక్కడ ట్రాన్స్‌కోకు రెగ్యులర్ ఏఈ లేరు. ఆ స్థానంలోకి ధర్మవరంలో పని చేస్తున్న కొండారెడ్డి బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికారు.

సూర్యఘర్‌ను వినియోగించుకోండి: ఎమ్మెల్యే

శింగనమల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ యోజన పథకాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ గురువారం ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఈ పథకం ప్రారంభమైందన్నారు. సోలార్ విద్యుత్‌ను వినియోగించాలనుకునే వారు సంబంధితాధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

టీచర్లపై ఒత్తిడి లేకుండా చూడాలని వినతి

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): విద్యావ్యవస్థలో కొత్త సంస్కరణలపేరుతో వివిధ కొత్త విధానాలను తీసుకొస్తుండడంతో టీచర్ల మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారని అనంతజిల్లా టీచర్ల సంఘాలనేతలు ఎన్జీఓ రాష్ట్ర అధ్యక్షుడు విద్యాసాగర్‌కు తెలిపారు. గురువారం ఆయన జిల్లాకేంద్రానికి రావడంతో ఓహోటల్‌లో ఎస్టీయూ నేతలు రమణారెడ్డి, రామాంజనేయులు, డేనియల్, మల్లికార్జున, టీఎన్‌యుఎస్ నాయకులు దగ్గుపాటి ప్రకాష్‌రావు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. పరీక్షల్లో కొత్త విధానం పేరుతో తీసుకొచ్చిన అసెస్‌మెంట్ బుక్‌లెట్‌లో పరీక్షలు, మూల్యాంకన చాలా ఇబ్బందిగా మా రిందన్నారు. దీనివల్ల టీచర్లు,పిల్లలు మానసికంగా ఇబ్బందిపడుతున్నారన్నారు. వెంటనే మూల్యాంకనం విధానం పరీక్ష నిబంధనను ఉపసంహరించుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

రేపు చక్కెర బహిరంగ వేలం

నార్పల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గూగూడు కుళ్లాయిస్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన చక్కెరను పోగు చేసుకునేందుకు బహిరంగ వేలం శనివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శోభ గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటలకు వేలం నిర్వహిస్తామని అన్నారు.

అర్హులకు అన్యాయం చేశారు

● కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల ఆందోళన

● న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ


ఆందోళన చేస్తున్న దివ్యాంగులు, సంఘాల నాయకులు

అనంతపురం వైద్యం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): రీవెరిఫికేషన్ పేరుతో తమకు పింఛన్లు రాకుండా అన్యాయం చేశారని దివ్యాంగులు రోడ్డెక్కారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట గురువారం వారు వికలాంగుల హక్కుల పోరాట సమితి(వీహెచ్‌పీఎస్), ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సంయుక్తాధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు నరసింహులు, సాకే హరి, హరినాథ్‌రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను సరిదిద్దేందుకు రీవెరిఫికేషన్ చేపట్టామని అధికారులు ప్రకటించారన్నారు. సదరం సర్టిఫికెట్లు ఉన్నవారు మరోసారి డాక్టర్ల వద్దకు వెళ్లాలని సచివాలయాల వారిగా నోటీసులు జారీచేశారన్నారు. నెలలకొద్దీ రీవెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టి, అర్హులను అనర్హులుగా ప్రకటించారని మండిపడ్డారు. వందశాతం వికలత్వం ఉన్నవారిని సైతం అనర్హులుగా ప్రకటించారంటే.. ఏస్థాయిలో డాక్టర్లు పని చేశారో తెలుస్తోందన్నారు. కలెక్టర్ రావాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఒక బాధిత వ్యక్తి ఆత్మహత్యకు యత్నించడం కలకలం రేపింది. స్పందించి కలెక్టర్ వినోద్‌కుమార్ బాధితుల వద్దకు చేరుకుని శాంతింపజేశారు. లోపాలను సరిద్దేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులకు న్యాయం చేస్తామని హామీనిచ్చారు.

'లేడీస్ క్లబ్ సేవలు అభినందనీయం'


మాట్లాడుతున్న కలెక్టర్ సతీమణి భూమిక చంద్రలాలి

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నగరంలోని లేడీస్ క్లబ్ నిర్వహించే సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సతీమణి, ఆ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ భూమికచంద్ర లాలి పేర్కొన్నారు. లేడీస్‌క్లబ్‌లో నూతనంగా నిర్మించిన భవనాన్ని గురువారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. 80ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ లేడీస్ క్లబ్ నిత్యం ఇళ్లలో, వివిధ ఉద్యోగాల్లో బిజీగా ఉండే మహిళలకు ఆటవిడుపుగా నిలుస్తోందన్నారు. క్లబ్ ద్వారా వివిధ సేవాకార్యక్రమాలు చేపడుతుండడం అబినంద నీయమన్నారు. కార్యక్రమాల్లో భాగస్వామిగా నిలిచి పేదలకు సాయం చేస్తానని పేర్కొన్నారు. భారతీయ సమాజంలో మహిళలకు ప్రత్యేక స్థానం ఉండడం శుభపరిణామమని అన్నారు. అనంతరం ఆమెతో పాటు క్లబ్ సబ్‌కమిటీ సభ్యురాలు కేఎం షమీమ్‌షఫీని సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యురాలు పరిటాల శైలజ, సెక్రటరీ పద్మ నారాయణరెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ ఎంఆర్ వాణి, జాయింట్ సెక్రటరీ నవీన, కోశాధికారి అరుణశ్రీ, కార్యవర్గసభ్యులు సుశీల, లావణ్య, శ్రీదేవి, చంద్రకళ, రమాదేవి, రాధిక, రేణుకాదేవి తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రతపై కమిషనర్ సీరియస్

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక టవర్‌క్లాక్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లో అపరిశుభ్రతపై నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సప్తగిరిసర్కిల్, టవర్‌క్లాక్, రైల్వేస్టేషన్ ఏరియా, శ్రీనివాసనగర్, ఒకటోరోడ్డు, అరుణోదయ కాలనీ, హెచ్చెల్సీకాలనీ, ఐదో రోడ్డు, బళ్లారిరోడ్డులలో గురువారం ఆయన పర్యటించారు. ప్రధానంగా టవర్‌క్లాక్ వద్ద ఉన్న మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి వెంటనే చెత్త, మురుగును తొలగించి శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. అనంతరం బళ్లారి రోడ్డులో ఉన్న అన్నక్యాంటీన్‌లో ప్రజలను అడిగి ఆహారనాణ్యతను తెలుసుకున్నారు.

5న ఏఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నిక

● నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అనంత నగరపాలక సంస్థలో స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నిక సెప్టెంబరు 5న నిర్వహించనున్నట్లు ఏఎంసీ కమిషనర్ బాలస్వామి గురువారం తెలిపారు. ఈనెల 22 నుంచి 28వతేదీ వరకు నగరపాలక సంస్థ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు చెప్పారు. అదే రోజు నామినేషన్ల పత్రాలను ప్రదర్శిస్తారని, 29న నామినేషన్ల పరిశీలన ఉంటుందని అన్నారు. సెప్టెంబరు 1న నామినేషన్ల ఉపసంహరణకు చివరి గడువు, అదే రోజు సాయంత్రం 3గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారన్నారు. సెప్టెంబరు 5వతేదీన ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఏఎంసీలోని న్యూ కాన్ఫరెన్స్‌హాల్‌లో పోలింగ్ నిర్వహిస్తారన్నారు. అదేరోజు 3గంటలకు ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటిస్తామన్నారు. జీఓ నంబరు 49 ప్రకారం అనంత నగరపాలక సంస్థలో 50డివిజన్ల కార్పొరేటర్లు ఐదుగురు స్టాండింగ్ కమిటీ సభ్యులను ఎన్నుకోనున్నారు. ఏడాదిపాటు స్టాండింగ్ కమిటీ సభ్యుల పదవీకాలం ఉంటుంది.

ఆటో కార్మికులను ఆదుకోవాలి: ఏఐటీయూసీ



ఆటో కార్మికులతో కలిసి ర్యాలీ చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఆటోకార్మికులకు ప్రత్యేక సంక్షేమబోర్డు ఏర్పాటుచేసి ఆదుకోవాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నగరంలో గురువారం వారు ఆటోకార్మికులతో కలిసి ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు రాజారెడ్డి, రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని తీసుకురావడం వల్ల బాడుగలు లేక ఆటోకార్మికుల పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ఇలాంటి సమయంలో ఆటోకార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వాహన మిత్ర పథకం ఏర్పాటుచేసి నెలకు రూ 15వేలు ఆర్థికసాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణుడు, రాజు, కృష్ణానాయక్,రమేష్,నాగరాజు, సురేష్,నరేంద్ర ఆటో కార్మికులు పాల్గొన్నారు.

ఆటో మొబైల్ షాప్‌లో అగ్నిప్రమాదం

న్యూస్‌నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి: నగరంలోని బళ్లారి బైపాస్‌లోగల ఒక ఆటో మొబైల్ షాప్‌లో గురువారం రాత్రి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సంతోష్ అనే వ్యక్తి నడుపుతున్న ఆటో మొబైల్ షాప్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. షాప్‌లో భారీగా మంటలు రేగడంతో.. వస్తువులు కాలిపోయాయి. దుకాణంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపకశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. కారు విడిభాగాలు చాలావరకూ కాలిపోయాయని రూ.8 లక్షల వరకూ నష్టం జరిగిందని బాధితుడు వాపోయారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల సమస్యల్ని పరిష్కరించాలని ఏపీ పంచాయతీ కార్యదర్శుల సమాఖ్య నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన ఏపీఎన్‌జీఓ అధ్యక్షుడు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణ, విజయవాడ టౌన్ కమిటీ సభ్యులు రమేష్, ప్రసాద్‌లను గురువారం వారు కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సమాఖ్య నాయకులు శంకర్, మురళీకృష్ణ, నాగరాజు, అబిదుల్ల, వెంకట్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'వైసీపీ హయాంలో టీటీడీ ప్రతిష్టను దిగజార్చారు'

న్యూస్‌నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి: గత వైసీపీ ప్రభుత్వంలో చైర్మన్లుగా ఉన్న వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ ప్రతిష్టను ఎంతగానో దిగజార్చారని మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎంఎస్‌రాజు విమర్శించారు. నగరంలోని తన నివాసంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ హయాంలో టీటీడీ ప్రతిష్టను ఎంతో దిగజార్చారని మండిపడ్డారు. ప్రస్తుత చైర్మన్ బీఆర్ నాయుడు పారదర్శకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం టీటీడీ ప్రతిష్టను కాపాడుతూ ముందుకెళుతోందని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి పల్లకి సేవ


శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న భక్తులు

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): త్రైతసిద్ధాంత ప్రభోదసేవాసమితి, ఇందు జ్ఞానవేదిక ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లిలో గురువారం శ్రీకృష్ణుడి పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆరోరోజు గురువారం స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకం గా అలంకరించి పల్లకిలోగ్రామపురవీధుల గుండా ఊరేగించారు. స్థానికులే కాకుండా వివిధప్రాంతాల నుంచి వచ్చిన ప్రభోద సేవా సమితి సభ్యులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

రైతులకు పరిహారం అందజేత



చెక్కు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): డీ.హీరేహాళ్ మండలం బాదనహాళ్ క్రాసింగ్ రైల్వే స్టేషన్ నిర్మాణంలో భూములు కోల్పోయిన కాదలూరు గ్రామ రైతులకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు నష్ట పరిహారం చెక్కులను గురువారం రాత్రి అందజేశారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సంబంధిత అధికారుల సమక్షంలో 13 మందికి రూ.29.96 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, టీడీపీ నాయకులు మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

బార్ల నిర్వహణ సమయం పెంపు

గుత్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నూతన పాలసీ ప్రకారం బార్లను ఉదయం 10గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు నిర్వహించుకోవచ్చని ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలిపారు. స్థానిక ఎక్సైజ్ సీఐ కార్యాలయంలో వ్యాపారదారులకు నూతన బార్ పాలసీపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బార్ కేటాయింపు వేలం పద్ధతిలో కాకుండా లాటరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. ఎక్కువ మంది పోటీ పడాలని ఔత్సాహికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, సీఐ ఉమాదేవి, ఎస్ఐ అస్లాంబేగ్ పాల్గొన్నారు.

● గుంతకల్లుటౌన్ : గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలో మూడు బార్‌లకు దరఖాస్తు చేసుకోవాలని అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సూచించారు. స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో గురువారం బార్‌కు దరఖాస్తు చేసుకునే ఔత్సహికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన నూతన బార్ల పాలసీపై అవగాహన కల్పించారు. ఇందులో ఎక్సైజ్ సీఐ శివ సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

తాడిపత్రి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలో ప్రస్తుతం మూడు బార్లు ఉన్నాయని.. కొత్తగా మరో బార్ మంజూరైందని, వాటికి దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ నాయుడు తెలిపారు. ప్రస్తుత బార్ పాలసీ ప్రకారం అప్లికేషన్ ఎంట్రీ ఫీజు రూ.10 వేలు, రిజిస్ట్రేషన్ ఫీజు రూ.5లక్షలు, బార్ లైసెన్సు రూ.55 లక్షలు అని తెలిపారు. ఈనెల 26న లోపు దరఖాస్తు చేసుకోవాలని, 28న కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో కేటాయింపు జరుగుతుందన్నారు.

● రాయదుర్గం రూరల్ : రాయదుర్గం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నూతన మద్యం బార్ కొరకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఎక్సైజ్ సీఐ మహేష్‌కుమార్ పేర్కొన్నారు.

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ



యల్లనూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్సీకాలనీలో పెద్దమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, కలశస్థాపన కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులకు అన్నసంతర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు సూర్యనారాయణ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

తాడిపత్రి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కొనగుంటపల్లి, దిగువపల్లి, తేరన్నపల్లి గ్రామాల్లో పత్తి, మొక్కజొన్న పంటలను రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కిషోర్ గురువారం పరిశీలించారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలకు తీసుకోవాల్సిన సస్య రక్షణ చర్యలను ఆయన వివరించారు. ఆయన వెంట ఏఓ ఆంజనేయులు, వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

● బ్రహ్మసముద్రం : కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయాధికారులు మండలంలోని బ్రహ్మసముద్రం, తిప్పయ్యదొడ్డి, గుండిగానిపల్లి, వేపులపర్తి గ్రామాల్లోని వివిధ పంటలను గురువారం పరిశీలించారు. మొక్కజొన్నలో పోషకలోపాలకు యూరియా పొటాష్ వాడాలని సూచించారు. శ్రీ కనకమిత్ర రైతు గ్రూపునకు 80 శాతం రాయితీతో మంజూరైన డ్రోన్‌ను అందజేశారు. ఇందులో కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు, సేద్య విభాగ శాస్త్రవేత్త మల్లికార్జున, క్షేత్రపరిశీలనలో సహాయ వ్యవసాయ సంచాలకులు యల్లప్ప, వ్యవసాయాధికారి గోపాల్, విస్తరణాధికారి నందకిరణ్, సహాయకులు లిఖిత పాల్గొన్నారు.

పింఛన్ల పునఃపరిశీలనకు దరఖాస్తు చేసుకోండి

కణేకల్లు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో పింఛన్లు కోల్పోయిన దివ్యాంగులు సర్టిఫికెట్ల పునఃపరిశీలనకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ చంద్రమౌళి గురువారం తెలిపారు. మండలంలో దాదాపు 350 మంది దివ్యాంగులకు పింఛన్లను నిలిపివేశామని, అన్ని అర్హత పత్రాలతో స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

దివ్యాంగుల నిరసన

పుట్లూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తమకు పింఛన్లను పునరుద్ధరించాలని పలువురు దివ్యాంగులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన చేపట్టారు. నోటీసులు ఇచ్చి పింఛన్లను తొలగించడం సమంజసం కాదన్నారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

పింఛన్లను పునరుద్ధరించాలి

గుంతకల్లు టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అర్హులకు తొలగించిన దివ్యాంగుల పింఛన్లను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై నైరుతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద వైసీపీ నాయకులు గురువారం చేపట్టిన నిరసనలో ఆమె మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రీవెరిఫికేషన్ పేరుతో నియోజకవర్గంలో 1,661 మంది పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. అనంతరం ఆర్డీఓ ఏబీవీబీఎస్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు జింకల రామాంజినేయులు, ఎస్ఎండీఆర్ ఖలీల్, బావన్న, జయరామిరెడ్డి, అబ్దుల్‌బాసిడ్, వంశీయాదవ్ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి



మురళి (ఫైల్)

బెళుగుప్ప, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని దుద్దేకుంటలో టీడీపీ నాయకుడు తమ్మినేని మురళి (75) అనారోగ్యంతో గురువారం మరణించాడు. స్థానిక టీడీపీ నాయకులు తిమ్మప్ప, రమేష్, రాము, కిరణ్, అశోక్, లక్ష్మన్న సంతాపం వ్యక్తం చేశారు.

కాంట్రాక్టర్‌కు ప్రశంసా పత్రం అందజేత

గుంతకల్లు టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని డీ-1సెక్షన్‌లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ జేఎల్ఎం ఎం వీరభద్రయ్యకు ప్రశంస పత్రాన్ని ఏడీఏ కార్యాలయంలో ఏడీ నాగేంద్రకుమార్ గురువారం అందజేశారు. డివిజన్ అభివృద్ధికి అందించిన సేవలు, విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిందుకు ఈ ప్రశంస పత్రం అందజేసినట్లు తెలిపారు.

ఉన్న వాటికే దిక్కులేదు.. కొత్తవట..!

● నిరుపయోగంగా పశువుల తాగునీటి తొట్టెలు ● గతంలో మండలంలో 45 నిర్మాణం
● వైసీపీ హయాంలో నిర్వహణ లేక శిథిలం ● నేడు మరో 15 ఏర్పాటు
● నీరు సరఫరా లేక అవీ నిరుపయోగం ● పట్టించుకోని అధికారులు



విడపనకల్లులో నీటి సరఫరా లేక వృథాగా ఉన్న కొత్త నీటి తొట్టె, శిథిలమైన పాత తొట్టె

విడపనకల్లు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని వివిధ గ్రామాల్లో గతంలో టీడీపీ ప్రభుత్వం దాదాపుగా 45 నీటి తొట్టెలను ఏర్పాటు చేసింది. తాగునీటి సరఫరా చేసేలా పైపులనూ ఏర్పాటు చేసింది. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. దీంతో అవి శిథిలమయ్యాయి. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామాల్లో మళ్లీ పశువులకు తాగునీటి తొట్టెలను నిర్మించింది. అందులో భాగంగా అధికారులు మండలంలో మరో 16 తొట్టెలను పాత వాటి సమీపంలోనే నిర్మించారు. ఒక్కొక్క నీటి తొట్టెని రూ. 25వేల నుంచి 30 వేలతో నిర్మించారు. అయితే వాటికి నీటిని సరఫరా అయ్యేలా పైపులు ఏర్పాటు చేయడంగా అధికారులు గాలికి వదిలేశారు. దీంతో ఈ కొత్తవీ ప్రస్తుతం నిరుపయోగంగా మారాయి.

ఉత్సాహంగా బాధ్యతల స్వీకరణ

పాల్గొన్న ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, బండారు శ్రావణిశ్రీ



పామిడిలో ఎమ్మెల్యే, ప్రముఖులతో ధర్మకర్త మండలి సభ్యులు,



యల్లనూరులో అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న అనిల్‌కుమార్‌చౌదరి

పామిడి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక భోగేశ్వరస్వామి, చెన్నకేశవస్వామి ఆలయాల ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్‌గా పోలేపల్లి భారతి, సభ్యులుగా గోరంట్ల జయప్రద, పసువుల రామలక్ష్మి, నల్లబోతుల లత, పసుపులేటి సురేష్, పెమ్మక స్వామినాథరెడ్డి, వడుగూరు వెంకట రమణ, వడ్డే రామాంజనేయులు, దుస్తఖర్ పవన్ కుమార్‌తో ఆలయ ఇన్‌స్పెక్టర్ రాణి, ఈఓ క్రిష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని కులాల వారితో కమిటీ వేశామని, ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

● విరాళాలు వెల్లువ : భోగేశ్వరస్వామి ఆలయ రాజగోపురం, ఆలయ పునర్నిర్మాణానికి విరాళాలు వెల్లువెత్తాయి. టీడీపీ నాయకులు పీఆర్‌కే బాబు, ఈజర్ల బద్రీనాథ్, సీ రవిప్రసాద్, ఎం నాగార్జున, కే నాగరాజు, టీసీ చంద్రశేఖర్, ఏ రామాంజనేయులు మిత్ర బృందం రూ. 6,06,600 ను ఈఓకు అందజేశారు. ఎమ్మెల్యే రూ. లక్ష ఇస్తానని హామీ ఇచ్చారు. ధర్మకర్త మండలి సభ్యులు ఒక్కొక్కరు రూ. పదివేలు ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్, టీడీపీ మండల ఇన్‌చార్జి గుమ్మనూరు ఈశ్వర్, టీడీపీ డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పత్తి హిమబిందు, బీజేపీ నాయకులు అంకాల్ రెడ్డి, కూటమి నాయకులు గౌస్‌పీరా, బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి పాల్గొన్నారు.

● కళ్యాణదుర్గం : మండలంలోని విట్లంపల్లిలో కొండపై వెలసిన శ్రీ తిమ్మప్పస్వామి ఆలయ నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘం

● యల్లనూరు : స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ప్రభుత్వం నియమించిన కార్యవర్గ సభ్యులతో జిల్లా సొసైటీ సీఈఓ సురేఖవాణి ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా తరిగోపుల అనీల్‌కుమార్, డైరక్టర్లుగా డి. సుబ్బరాయుడు, సింగవరం రాము బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారధి, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏడీసీసీ బ్యాంక్ అధ్యక్షుడు కేశవరెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు డేగల కృష్ణమూర్తి, శ్రీరామ్‌రెడ్డి, బాబు, మండల కన్వీనర్ రామాంజనేయులు, వాసాపురం పాపానాయుడు, గొడ్డుమర్రి యోగానంద రెడ్డి, బొప్పేపల్లి రవీందర్‌రెడ్డి, శింగవరం మోహన్‌నాయుడు, కొత్తపల్లి శరత్‌చంద్రనాయుడు పాల్గొన్నారు.

నిరుపయోగంగా వ్యాయామ కేంద్రం



నిరుపయోగంగా ఉన్న వ్యాయామ పరికరాలు

కూడేరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన వ్యాయామ కేంద్రం (జిమ్) నిర్వహణ లేక.. నిరుపయోగంగా మారింది. దీన్ని నాలుగేళ్ల క్రితం ప్రారంభించారు. మొదట్లో స్థానికులు ఉదయం, సాయంత్రం పెద్ద సంఖ్యలో వచ్చేవారు. ఈ జిమ్ చుట్టూ కంచె లేకపోవడంతో ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చేవారు ఆ ప్రాంతంలో మూత్ర విసర్జన చేస్తుండటంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. దీంతో జిమ్ వచ్చే వారి సంఖ్య రోజురోజుకూ తగ్గి .. నేడు నిరుపయోగంగా మారింది. పంచాయతీ అధికారులు స్పందించి ఈ జిమ్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



దొర నందినిని సన్మానిస్తున్న అధ్యాపకులు

ఎన్‌సీసీ క్యాడెట్‌కు సన్మానం

రాయదుర్గం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక కేటీఎస్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ దొర నందినిని అదే కాలేజీలో గురువారం ఘనంగా సన్మానించారు. ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుకు గౌరవ వందన సమర్పించే కార్యక్రమానికి కళాశాల నుంచి నందిని మాత్రమే ఎంపికైందని, ఆ కార్యక్రమంలో పాల్గొని ప్రశంసా పత్రాన్ని అందుకొందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

2,120 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

బెళుగుప్ప, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని జీడిపల్లి రిజర్వాయర్ నుంచి ఇన్‌ఫ్లో 2,120 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 2, 080 క్యూసెక్కులు ఉన్నట్లు హంద్రీనీవా అధికారులు గురువారం తెలిపారు. రిజర్వాయర్‌లో నీటినిల్వ 1.729 టీఎంసీలు ఉన్నట్లు, ఫేజ్-2కు 1,520 క్యూసెక్కులు వెళుతున్నట్లు తెలిపారు.



నివాళులర్పిస్తున్న వెంకట శివుడు యాదవ్

కౌన్సిలర్ షరీఫ్‌కు ఘన నివాళి

గుంతకల్లు/టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక 35 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ మహమ్మద్ షరీప్ అనారోగ్యంతో మరణించిన విషయం తెల్సిందే. గురువారం షరీఫ్ నివాసానికి టీడీపీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ వేరువేరుగా వెళ్లి.. ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ యువనాయకులు ఆర్ పవన్ కుమార్ గౌడ్, అనిల్‌గౌడ్, టీ కేశప్ప, శ్రీరాములు, ముక్క న్న గారి రామాంజినేయులు, బండి లక్ష్మీదేవి, మన్నుఖాన్ పాల్గొన్నారు.



దరఖాస్తును అందజేస్తున్న నాగరాజు, టీడీపీ నాయకులు

చైర్మన్ స్థానానికి దరఖాస్తు అందజేత

ఉరవకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెన్నహోబిలం లక్ష్మినరసింహస్వామి దేవస్థానం పాలక మండలి చైర్మన్ స్థానానికి ఏఎంసీ మాజీ చైర్మన్ రేగాటి నాగరాజు ఆలయ ఈవో రమేష్‌బాబుకు గురువారం దరఖాస్తు అందజేశారు. మంత్రి కేశవ్ ఆదేశాల మేరకు ఆయన దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్‌భాస్కర్ మారెన్న, వ్యాసాపురం సర్పంచ్ సీతారాములు, గోవింద్, చాబాల ఎర్రిస్వామి పాల్గొన్నారు.

వినాయక ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

తాడిపత్రి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో వినాయక ఉత్సవాలను ఎన్నడూలేని విధంగా సంప్రదాయపద్ధతిలో నిర్వహిద్దామని మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయకుని ఊరేగింపు లో రసాయన రంగులు చల్లకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఎవరైనా షాపుల్లో రసాయన రంగులు విక్రయిస్తే ఆ షాపును సీజ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కత్తి రామచంద్రారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, అంకాల్ రెడ్డి, రాధాకృష్ణ, చంద్రమోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా షంషేర్ ఊరేగింపు

ఉరవకొండ, ఆగసు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలో బీబీజైనబ్బీ దర్గా ఉరుసు ఉత్సవాలలో భాగంగా షంషేర్ ఊరేగింపును గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో అమ్మవారికి ప్రార్థనలు చేశారు. పామిడి బాషా సాబ్ అంగడి నుంచి షంషేర్ రాయదుర్గం బుడేన్‌సాబ్ ఇంటికి చేర్చారు. రాత్రి షంషేర్‌ను పట్టణంలోని వీధుల గుండా ఊరేగించారు. ఈ ఉత్సవాలకు జిల్లా నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై అంగన్‌వాడీల ఆందోళన

తాడిపత్రి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో అశోక్‌పిల్లర్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. దేశవ్యాప్తంగా ఆందోళనలో భాగంగా వారీ కార్యక్రమాన్ని చేపట్టారు. వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, 1810 మినీ వర్కర్లకు విద్యార్హతలో వెసులుబాటు కల్పించాలని కోరారు.

● కళ్యాణదుర్గంరూరల్ :స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఇందులో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్‌ప్రసాద్, ప్రాజెక్టు కార్యదర్శి పాతక్క, అంగన్‌వాడీ యూనియన్ సెక్టార్ లీడర్స్ వన్నూరమ్మ, శకుంతల, సువర్ణ, వెంకటలక్ష్మీ, రాధ పాల్గొన్నారు.

● రాయదుర్గం రూరల్ : స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారు. ఇందులో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.

● గుంతకల్లుటౌన్ : అంగన్‌వాడీ యూనియన్ నాయకులు, సీఐటీయూ నాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఇందులో ఏపీ అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రేష్మా, గంగా, సీఐటీయూ పట్టణ కార్యదర్శి సాకే నాగరాజు, అధ్యక్షుడు జగదీష్, నాయకులు తిమ్మప్ప పాల్గొన్నారు.
అలాగే బెళుగుప్ప, కుందుర్పి, గుత్తి, యల్లనూరు, కణేకల్లు, యాడికి, బ్రహ్మసముద్రం, పెద్దవడుగూరు ప్రాంతాల్లోనూ ఆందోళన చేపట్టారు.



బెళుగుప్ప తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీల ఆందోళన

సర్వేలను త్వరగా పూర్తి చేయండి

కూడేరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్దేశించిన సమయంలో సర్వేలు పూర్తి చేయాలని డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి నాగశివలీల పేర్కొన్నారు. గురువారం స్థానిక సచివాలయాలను ఆమె పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశమయ్యారు. ఆమె వెంట ఎంపీడీఓ కుళ్లాయిస్వామి, ఏపీఓ పోలేరయ్య ఉన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ ప్రారంభం

ఉరవకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశ భవనంలో ఎంపీఈవోలు, వీఏఏలకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఇందులో ఏడీఏ సత్యనారాయణ ప్రకృతి వ్యవసాయం వల్లే కలిగే లాభాలు వివరించారు. ఇందులో ఏవోలు రామకృష్ణ, పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను

రెన్యువల్ చేయాలి

తాడిపత్రి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏను రెన్యువల్ చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు తహసీల్దార్ సోమశేఖర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఇందులో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు ఆనంద్, ఇసాక్, ప్రకాష్, చుక్కలూరు, ఆలూరు, సజ్జలదిన్నె, యాడికి మండలం గుడిపాడు గ్రామస్థులు పాల్గొన్నారు.

సచివాలయం తనిఖీ

గుత్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్సీ కాలనీ-2లో 8వ సచివాలయాన్ని మున్సిపల్ కమిషనర్ జబ్బర్‌మీయా గురువారం తనిఖీ చేశారు. సిబ్బంది సమయ పాలన పాటించాలని, బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా వేయాలని అన్నారు. మూవ్‌మెంట్ రిజిస్టర్, డైలీ ప్రోగ్రెస్‌ను నమోదు చేయాలన్నారు. ఆయన వెంట ఆర్వో సతీష్, కమలాకర్, రెవెన్యూ, సిబ్బంది ఉన్నారు.

వృద్ధుల దినోత్సవం

గుత్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ పెన్షనర్స్ భవనంలో వృద్ధుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అదనపు కార్యదర్శి కుళ్లాయిబాబు, నాయకులు రామ్మోహన్, పక్రుద్దీన్, మేరీ, సులోచన, ఎలిజబెత్, నారాయణరెడ్డి, హాజన్ ఆహ్మద్, శ్యామిల్ పాల్గొన్నారు.

క్రైం న్యూస్ ..

బైక్ బోల్తా - రైతుకు గాయాలు

కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కంబదూరు మండలం మరిమాకులపల్లికి చెందిన రైతు మల్లికార్జున ద్విచక్రవాహనంలో వస్తుండగా కుక్క అడ్డురావడంతో అదుపుతప్పి కింద పడి గాయపడ్డాడు. ఇతను పంట మందుల కోసం కళ్యాణదుర్గానికి బైక్‌పై వస్తుండగా.. బ్రహ్మయ్యగుడికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన అతన్ని ఆటోలో కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పట్టణ పోలీసు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఇద్దరి అరెస్ట్

యాడికి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక కుంటలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేశామని, 10 క్వార్టర్ బాటిళ్లను సీజ్ చేసి కేసు నమోదు చేశామని సీఐ ఈరన్న గురువారం తెలిపారు. అలాగే యాడికిలో మట్కారాస్తున్న మరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామని, అతని వద్ద ఉన్న రూ.7200 నగదు, మట్కా చీటీలు సీజ్ చేసి కేసు నమోదు చేశామన్నారు.

బియ్యం స్వాధీనం

గుంతకల్లు టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని ఎస్టేట్‌లోని ఓ కొట్టంలో అక్రమంగా నిల్వ ఉంచిన 115 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు బుధవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. ఆ బియ్యాన్ని స్టాక్ పాయింట్‌కు తరలించినట్లు సీఎస్‌డీటీ సుబ్బలక్ష్మి గురువారం తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగులకు కూటమి అండ : ఎమ్మెల్యే



భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. గురువారం పట్టణంలో ఏపీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ ఉద్యోగుల అసోసియేషన్ నూతన భవనాన్ని ఏపీఎన్‌జీఓ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాధవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు సక్రమంగా జీతాలు కూడా ఇవ్వలేకపోయిందని, ప్రశ్నించిన ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని అన్నారు. కాని కూటమి ప్రభుత్వం ఉద్యోగులకు సక్రమంగా జీతాలు ఇస్తూ.. ఇచ్చిన హామిలన్నీ నెరవేరుస్తోందని అన్నారు. కాగా ఈ భవన నిర్మాణానికి రూ. 4 లక్షలు అందజేసిన ఎమ్మెల్యేను సంఘం నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు, ఆయాశాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర జేఏసీకి ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు



ఏపీ రాష్ట్ర జేఏసీ చైర్మన్‌తో మాట్లాడుతున్న గౌని పాతిరెడ్డి

కళ్యాణదుర్గం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపై పోరాడే ఏపీ జేఏసీకి ఏపీటీఎఫ్ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి తెలి పారు. గురువారం కళ్యాణదుర్గం పట్టణానికి వచ్చిన జేఏసీ చైర్మన్ విద్యాసాగర్, ఏపీఎన్జీఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డీవీ రమణతో ఆయన మాట్లాడారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలుపై, పీఆర్సీ కమిటీ ఏర్పాటుపై ఉద్యమ నిర్మాణం చేపట్టా లని ఆయన కోరారు. ఒక వేళ పీఆర్సీ ఆలస్యమైతే తక్షణమే 30 శాతం ఐఆర్ ప్రకటించేలా, బకాయిపడ్డ నాలుగు డీఏలను విడుదల చేయించేలా రాష్ట్ర జేఏసీ రాజీలేని పోరాటం చేయాలని కోరారు.